TGTEL/25/A0880

# నమస్తే భారత్

తెలుగు దినపత్రిక

NAMASTHE BHARAT TELUGU DAILY




మల్కాజిగిరి | సంపుటి : 01 సంచిక : 57 | శనివారం, మార్చి 21, 2026, | పేజీలు - 08 వెల : 4/-

# బడ్జెట్ లో కొత్త పథకాలు

## వీరికి భారీగా లబ్ధి అమలు ముహూర్తం

**హైదరాబాద్ :** తెలంగాణ ప్రభుత్వం బడ్జెట్ లో కొత్త పథకాలను ప్రకటించింది. సంక్షేమ రంగానికి అధిక మొత్తం లో నిధులు కేటాయించారు. కొత్తగా ప్రతీ కుటుంబానికి రూ 5 లక్షల భీమా సదుపాయం కల్పించే లా నిర్ణయం తీసుకున్నారు. అదే విధంగా కొత్తగా రానున్న ఆర్థిక సంవత్సరంలో రెండు లక్షల మేర కొత్త పెన్షన్లు మంజూరు చేయనున్నారు. ఇక.. విద్యార్థుల కోసం బడ్జెట్ లో రెండు పథకాలను భట్టి ప్రకటించారు. వీటి అమలు పైనా స్పష్టత ఇచ్చారు.తెలంగాణ బడ్జెట్ 2026-27 లో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క కొత్త పథకాలను ప్రకటించారు. కొత్తగా రాష్ట్రంలోని అందరికీ ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం అమలు కు నిర్ణయించారు. దీని ద్వారా రాష్ట్రంలోని 1 కోటి 15 లక్షల కుటుంబాలకు రూ.5 లక్షల జీవిత బీమా పథకం కింద భరోసా



లభిస్తుంది. జూన్, 02, 2026 నుంచి ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని ప్రారంభిస్తామని తెలిపారు. ఈ పథకానికి బడ్జెట్?లో రూ.4 వేల కోట్ల మేర కేటాయింపు చూపించారు.అదే విధంగా కొన్ని ప్రభుత్వ పాఠశాలలకు ఆధునిక మౌలిక సదుపాయాలు కల్పించి, నాణ్యమైన శిక్షణ పొందిన ఉపాధ్యా యులు, డిజిటల్ సదుపాయాలతో ప్రత్యేక రవాణా వ్యవస్థలను ఏర్పాటు చేసి అన్ని వనరు లతో కూడిన తెలగాణ పబ్లిక్ స్కూళ్లుగా మార్పు చేయాలని భావిస్తున్నట్లు భట్టి బడ్జెట్? ప్రసం గంలో వెల్లడించారు. ప్రీ ప్రైమరీ నుంచి 12 వ తరగతి వరకు 1500 మంది విద్యార్థులకు ఉచిత విద్యను అందిస్తామన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ఇంటర్మీడియట్ కోర్సు చదువుతున్న విద్యార్థులకు ఇకపై నూతనంగా మధ్యాహ్న భోజన పథకాన్ని విస్తరించనున్నారు.అదే విధంగా జూన్ లో ప్రారంభం కానున్న అందించనున్నారు.

# ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన సీఎం



**హైదరాబాద్ :** పవిత్ర రంజాన్(ఈద్-ఉల్-ఫితర్) పండుగ సందర్భంగా రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. ముస్లిం సోదర సోదరీమణులు తమ కుటుంబ సభ్యులు, బంధు మిత్రు లందరితో సంతోషంగా రంజాన్ వేడుకలు నిర్వహించుకోవాలని ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి అన్నారు. ఉపవాస దీక్షలు, ప్రార్థనలతో ఆధ్యాత్మిక చింతన పెంచుకునే ఈ పండుగ.. సోదర భావాన్ని పెంపొం దించాలని ఆకాం క్షించారు. ముస్లింల సంకే్షమానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని, లౌకికవాదానికి పెద్దపీట వేస్తామని ఆయన పేర్కొన్నారు.'రంజాన్ పండుగ లౌకిక వాదానికి, మత సామరస్యానికి ప్రతీకగా నిలుస్తుంది. ముస్లింల పవిత్ర గ్రంథం ఖురాన్ ఉద్భవించిన రంజాన్ మాసంలో ముస్లింలు అనుసరించే కఠోర ఉపవాస దీక్షలు, క్రమశిక్షణతో నిర్వహించే ప్రార్థనలు, జకాత్, ఫిత్రా పేరుతో పేదలకు చేసే దాన ధర్మాలు మానవాళికి ఆదర్శంగా నిలుస్తాయి' అని రేవంత్ రెడ్డి చెప్పారు. గంగా జమునా తెహజీబ్‌కు తెలంగాణ ప్రతీక అని, ముస్లిం మైనార్టీల అభ్యున్నతికి తమ ప్రభుత్వం అత్యంత ఆయన గుర్తుచేశారు.

# రాష్ట్ర మొత్తం బడ్జెట్ 3,24,234 కోట్లు

## ఏ శాఖకు ఎన్ని కోట్లు అంటే



**హైదరాబాద్ :** తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అసెంబ్లీలో బడ్జెట్ ప్రవే శపెడుతున్నారు. రాష్ట్ర బడ్జెట్ మొత్తం విలువ రూ.3,24,234 కోట్లుగా ఆయన వెల్లడి ంచారు. రెవెన్యూ వ్యయం రూ.2,34,406 కోట్లుగా, మూలధన వ్యయం రూ.47,267 కోట్లు, తలసరి ఆదాయం రూ.4,18,931 కోట్లుగా పేర్కొన్నారు. రాష్ట్ర వృద్ధి రేటు 10.2 శాతమని ప్రకటించారు.ఈ బడ్జెట్‌లో రాష్ట్ర ప్రభుత్వం విద్యాశాఖకు 26,674 కోట్లు, వ్యవసాయ శాఖకు 23,179 కోట్లు, విద్యుత్ శాఖకు 21,285 కోట్లు, పౌరసరఫరాల శాఖకు 7,366 కోట్లు, పశుసంవర్ధక శాఖకు 1,529 కోట్లు, వైద్య శాఖకు 13,679 కోట్లు, కార్మిక శాఖకు 998 కోట్లు, పర్యాటక రంగానికి 1,224 కోట్లు, మహిళా శిశు సంక్షేమ శాఖకు 3,143 కోట్లు, ఎస్సీ సంక్షేమానికి రూ.11,784 కోట్లు, ఎస్టీ సంక్షేమానికి రూ.7,937 కోట్లు, బీసీ సంక్షేమానికి 12,511 కోట్లు, మైనారిటీ సంక్షేమానికి రూ.3,769 కోట్ల చొప్పున కేటాయించారు.అదేవిధంగా పట్టణాభివృద్ధి, పురపాలక శాఖకు రూ.17,907 కోట్లు, న్యాయశాఖకు రూ.2,367 కోట్లు, తెలిపారు.

# ఇదొక బోగస్ బడ్జెట్..

# అన్ని వర్గాలకు మొండి చేయి

## : హరీష్‌రావు

**హైదరాబాద్ :** తెలంగాణ బడ్జెట్‌పై బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు, మాజీ మంత్రి హరీష్‌రావు పెదవి విరిచారు. ఇదొక ఝూటా బడ్జెట్ అని, బోగస్ బడ్జెట్ అని ఆయన మండిపడ్డారు. ఈ బడ్జెట్‌తో ప్రభుత్వం అన్ని వర్గాల వారిని మోసం చేసిందని విమర్శించారు. ఉద్యోగుల సమస్యలను, ఆర్టీసీ కార్మికుల సమస్యలను, నిరుద్యోగల సమస్యలను పట్టించుకున్న పాపాన పోలేదని ఆరోపించారు.



వృద్ధులకు, వికలాంగులకు ఇచ్చిన పించన్ పెంపు హామీలను కూడా సర్కారు మరిచిపోయిందని ఎద్దేవా చేశారు. మహిళలకు నెలకు రూ.2,500 పెన్షన్ ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు.ఈ బడ్జెట్‌లో సకలజనుల దక్కింది గుండు సున్నా తప్ప ఏమీ లేదని హరీష్‌రావు విమర్శించారు.అంకెలగారడీ, మాటల గారడీ తప్ప ప్రభుత్వానికి పేదలపట్ల ఏమాత్రం చిత్తశుద్ధి లేదనే విషయం ఈ బడ్జెట్‌ద్వారా అర్థమవుతోందని అన్నారు. అసెంబ్లీ ఎన్నికలప్పుడు ప్రజలకు అభయహస్తమని హామీ ఇచ్చారని,ఇప్పుడు మూడో బడ్జెట్‌లో కూడా రిక్తహస్తమే మిగిల్చారని ఆరోపించారు.

# పొంగులేటి కొడుకు హర్ష కబ్జా

## బాగోతం మరోసారి వెలుగులోకి..



**హైదరాబాద్ :** మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కొడుకు హర్ష కబ్జా బాగోతం మరోసారి బయటపడింది. 300 కోట్ల వట్టినాగులపల్లిలోని 20 ఎకరాల ప్రైవేటు స్థలం కబ్జా చేసేందుకు దౌర్జన్యానికి పాల్ప డ్డాడు.రంగారెడ్డి జిల్లా గండిపేట మండలం వట్టినాగులపల్లిలోని 300 కోట్ల విలువైన 20 ఎకరాల ప్రైవేట్ స్థలాన్ని కబ్జా చేసేందుకు ప్రయత్నించిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కొడుకు యత్నించాడు. పొంగులేటి కొడుకు అనుచరులు పట్టపగలే ముఖానికి మాస్కులు ధరించి, ప్రహారీ గోడ కూల్చేశారు. యజమానులు హైకోర్టు ఆర్డర్ చూపించినా, మా బాస్ కూల్చేయమన్నాడని దౌర్జన్యం చేవారు.దాదాపు 30 సార్లు 100కు ఫోన్ చేసినా, పోలీసులు రాలేదని, రెండు గంటల అనంతరం వచ్చి, రౌడీలను కాకుండా తమ వద్ద పనిచేసే వారిని తీసుకెళ్లారని యజమానుల ఆరోపించారు. 40 ఏళ్ల క్రితమే ఈ భూమి తమ పేరిట రిజిస్ట్రేషన్ అయిందని, గతంలో ఇలాగే దౌర్జన్యం చేస్తే తమ ఫిర్యాదు మేరకు పొంగులేటి కొడుకు హర్షపై ఎఫ్ఐఆర్ నమోదు చేసిన పోలీస్ అధికారిని సస్పెండ్ చేశారని బాధితులు ఆగ్రహం వ్యక్తం చేశారు.

# ఇది ఫేక్, ఫేకర్, ఫేకెస్ట్ ప్రభుత్వం..

## రివిజన్, ఫ్యాబ్రికేటెడ్ బడ్జెట్

### : కవిత ధ్వజం

**హైదరాబాద్ :** తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ పై తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత మండిపడ్డారు. ఇది ఫేక్, రివిజన్, ఫ్యాబ్రికేటెడ్ బడ్జెట్ అంటూ నిప్పులు చెరిగారు. తెలంగాణ రాష్ట్ర బడ్జెట్లో అన్ని వర్గాల వారిని మోసం చేస్తారని కవిత మండిపడ్డారు. బీసీలు, మహిళలు, నిరుద్యోగులు, రైతులు, వికలాంగులు అందరినీ మోసం చేశారని కవిత ధ్వజమెత్తారు.మంతులు ఒకరిని మించి ఒకరు ఫేక్ ముచ్చట్లు: కవితఒక్కో కుటుంబంపై రూ.9లక్షల అప్పుమోపారన్నారు. బడ్జెట్



లో తెలంగాణ ఉద్యమకారులను పూర్తిగా విస్మరించారన్నారు. కాంగ్రెస్ నాయకులు ఒకరిని మించి ఒకరు ఫేక్ ముచ్చట్లు చెబుతున్నారని మండిపడ్డారు.మోడీ బడే భాయ్ అని ఢిల్లీకి పోయి వందరూపాయలు కూడా తేలేదని ధ్వజమెత్తారు. రాహుల్ గాంధీ మా హైదరాబాదీ సలీం ఫేక్ లాంటి వ్యక్తి అన్న కవిత సలీం ఫేక్ కనీసం ప్రజలను నవ్విస్తాడు.. కానీ రాహుల్ మా ప్రజలను ఏడిపిస్తున్నారన్నారు.ప్రభుత్వానికి విజన్ లేదని అందుకే రివిజన్ బడ్జెట్‌తెలంగాణ రాష్ట్రంలో ఉన్న ప్రస్తుత ప్రభుత్వం ఫేక్, ఫేకర్, ఫేకెస్ట్ ప్రభుత్వమని కవిత పేర్కొన్నారు. అందుకే ఇక నుంచి రాహుల్ గాంధీకి "రాహుల్ ఫేక్" అని నామకరణం చేస్తున్నాం అన్నారు కవిత.

## "తృణమూల్" ఎన్నికల మ్యానిఫెస్టో రిలీజ్..

# మమతా బెనర్జీ 10 హామీలు ఇవే..



**పశ్చిమ బెంగాల్ :** పశ్చిమ బెంగాల్‌లో ఎన్నికల వేడి రోజు రోజుకీ పెరుగుతోంది. అధికార, ప్రతిపక్ష పార్టీల మధ్య మాటల యుద్ధం తీవ్ర స్థాయికి చేరుకోగా, రాజకీయ వాతా వరణం మరింత హీటెక్కింది. ఈ కీలక సమ యంలో తృణమూల్ కాంగ్రెస్ అధి నేత్రి, సీఎం మమతా బెనర్జీ పార్టీ ఎన్నికల మ్యానిఫెస్టోను ఘనంగా విడుదల చేసింది. మరోసారి అధికారంలోకి రావడమే లక్ష్యంగా ప్రజల జీవితాల్లో మార్పు తీసుకురావాలని హామీ ఇస్తూ 'ప్రతి ఇంటికి అభివృద్ధి, ప్రతి కుటుంబానికి భరోసా' అనే నినాదంతో ముందుకెళ్తోంది. బెంగాల్ ఓటర్లను ఆకర్షించి మరోసారి అధికార పీఠాన్ని దక్కించుకోవడమే లక్ష్యంగా 10 కీలక హామీలు ప్రకటించారు. మరోసారి తమ పార్టీని గెలిపిస్తే రాబోయే ఐదేళ్లలో ప్రతి ఇంట్లో ఆనందం నింపాలనే ఆశయంతో పనిచేస్తామన్నారు.మమతా బెనర్జీ 10 హామీలు ఇవే..మహిళలు, యువతకు ఆర్థిక భరోసా..మ్యానిఫెస్టోలో మహిళలకు ప్రత్యేక ప్రాధాన్యత ఇచ్చారు. 'లక్ష్మీర్ భండార్' పథకం కింద ప్రస్తుతం ఇస్తున్న సాయాన్ని పెంచుతూ, జనరల్ వర్గాల మహిళలకు నెలకు ఇవ్వనున్నట్లు ప్రకటించారు.

# కుటుంబ సమేతంగా తిరుమలకు చేరుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబు..

**అమరావతి :** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ కుటుంబ సభ్యులతో కలిసి తిరుమలకు చేరుకున్నారు. లోకేష్ - బ్రాహ్మణి దంపతుల కుమారుడు దేవాన్ష్ పుట్టినరోజును పురస్కరించుకొని వీరంతా శ్రీ వెంకటేశ్వర స్వామి దర్శనం కోసం వచ్చారు. ఈ క్రమంలోనే తిరుమల తిరుపతి దేవస్థానం అధికారులు సీఎం కుటుంబానికి గాయత్రి నిల యంలో ప్రత్యేక స్వాగతం పలికారు. టీటీడీ చైర్మన్, ఈవో, అదనపు ఈవో సహా పలువురు ఉన్నతాధికారులు వారిని ఆహ్వానిం చారు.రేపు శ్రీవారి దర్శనం..ఇక ఇప్పటికే సీఎం చంద్రబాబు నాయుడు కుటుంబం ప్రత్యేక వసతుల్లోకి వెళ్లింది. వీరంతా ఈరోజు రాత్రి తిరుమలలోనే బస చేయనుండగా.. రేపు ఉదయం శ్రీవారిని దర్శించుకోనున్నారు. ప్రత్యేక ఏర్పాట్ల మధ్య



దర్శనం నిర్వహించేందుకు అధికారులు సిద్ధమయ్యారు. దేవాన్ష్ జన్మదినం సందర్భంగా కుటుంబ సభ్యులంతా కలిసి స్వామివారి ఆశీస్సులు పొందనున్నారు. శనివారం ఉదయం ప్రత్యేక పూజల్లో పాల్గొని దేవాన్ష్ పుట్టినరోజును ఆధ్యాత్మికంగా జరుపుకోనున్నారు.ప్రముఖుల రాకతో తిరుమలలో భద్రతను మరింత కట్టుదిట్టం చేశారు. పోలీసు అధికారులు ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేసి, భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ట్రాఫిక్, క్యూలైన్ నిర్వహణలో మార్పులు చేశారు. ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక చర్యలు తీసుకున్నారు.మరోవైపు తిరుమలకు వచ్చిన సందర్భంగా సీఎం చంద్రబాబు నాయుడు కొంతమంది భక్తులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నట్లు సమాచారం. తిరుమలలో భక్తులకు మరింత సౌకర్యాలు పేర్కొన్నట్లు తెలుస్తోంది.

# డీ-సిల్టింగ్ పేరుతో అక్రమ ఇసుక తవ్వకాలు ఆపాలి: సిపిఎం డిమాండ్

**నమస్తే భారత్: మణుగూరు, మార్చి 20 (మూర్తి)**
మణుగూరు మండలంలో డీ-సిల్టింగ్ పేరుతో గోదావరి నదిలో జరుగుతున్న అక్రమ ఇసుక తవ్వకాలను వెంటనే నిలిపివేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం మణుగూరులో పర్యటించిన ఆయన ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. సీతమ్మ సాగర్ ప్రాజెక్టు నిర్మాణం పేరుతో అక్రమంగా ఇసుక తవ్వకాలు జరుగుతున్నాయని ఆయన ఆరోపించారు. అనుమతులు ఒకచోట తీసుకుని తవ్వకాలు మరోచోట నిర్వహిస్తూ భారీగా ఇసుక దోపిడీ జరుగుతోందని విమర్శించారు. గోదావరి నదిలో అక్రమంగా అడ్డుకట్టలు వేసి రోడ్డు నిర్మాణం చేసినా సంబంధిత మైనింగ్ అధికారులు చూస్తూ ఊరుకుంటున్నారని మండిపడ్డారు. ఈ ఘటనలపై అధికారులు ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం విచారకరమని అన్నారు. మణుగూరు మండలం విజయనగరం, తిర్లాపురం, సాంబాయిగూడెం, అన్నారం, రాయిగూడెం గ్రామాల పరిధిలో జరుగుతున్న ఇసుక రీచ్‌లను స్వయంగా పరిశీలిస్తామని తెలిపారు. జిల్లా మరియు రాష్ట్ర స్థాయి అధికారులు వెంటనే




స్పందించి అక్రమ మైనింగ్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇసుక మాఫియా కారణంగా ప్రభుత్వానికి ఆదాయ నష్టం జరుగుతోందని, అలాగే పర్యావరణానికి తీవ్ర నష్టం కలుగుతోందని ఆయన పేర్కొన్నారు. ఏజెన్సీ ప్రాంత అభివృద్ధికి అడ్డంకిగా మారిన ఈ అక్రమ కార్యకలాపాలను అరికట్టాల్సిన అవసరం ఉందన్నారు. 2010 నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ చట్టం సెక్షన్ 14, 15 ప్రకారం సహజ వనరులైన ఇసుకపై అక్రమ మైనింగ్, రవాణా నిర్వహిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఈ అక్రమాలకు సహకరిస్తున్న ప్రజాప్రతినిధులపైనా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వం వెంటనే స్పందించకపోతే సిపిఎం ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అక్రమ మైనింగ్‌ను అడ్డుకునే వరకు పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి సత్రపల్లి సాంబశివరావు, సీనియర్ నాయకులు నెల్లూరు నాగేశ్వరరావు, మండల కమిటీ సభ్యులు బొల్లం రాజు, మాచర్ల లక్ష్మణరావు, ఎస్. వెంకట్రావు, గుండి భీమయ్య తదితరులు పాల్గొన్నారు

# జాతీయ ఇన్ స్పైర్ అవార్డు - మనక్, 2026కు ఎక్స్ లెంట్ భాషా హై స్కూల్ విద్యార్థిని ఎంపిక


**నమస్తే భారత్: పినపాక: భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో (మూర్తి)**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పినపాక మండలం, ఇ. బయ్యారం లో గల ఎక్స్ లెంట్ భాష హై స్కూల్ లో 9వ తరగతి చదువుతున్న జి. గీతిక రూపొందించిన "కొండ ప్రాంతాలలో సురక్షిత ప్రయాణం"(సేఫ్ జర్నీ ఎట్ ఘాట్ రోడ్డు) అను వినూత్న ఆలోచనకు గాను జాతీయ స్థాయిలో ఇన్స్ పైర్ అవార్డు బి మనక్,2026 కు ఎంపికైనట్లు ఎక్స్ లెంట్ విద్యాసంస్థల (ఎక్స్ లెంట్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్) చైర్మన్ యూసఫ్ షరీఫ్ తెలిపారు. జాతీయ స్థాయిలో ఎంపికైనందుకు విద్యార్థినిని పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు అభినందించారు. ఈ సందర్భంగా ఎక్స్ లెంట్ విద్యాసంస్థల చైర్మన్ యూసఫ్ షరీఫ్ మాట్లాడుతూ.... పాఠశాల స్థాయి నుంచే విద్యార్థులలో సైన్స్, పరిశోధన మరియు ఆవిష్కరణల పట్ల ఆసక్తిని పెంపొందించడానికి భారత ప్రభుత్వం ఇన్స్ పైర్ అవార్డుబిమనక్ అనే బృహత్తర కార్యక్రమాన్ని తీసుకువచ్చిందని అన్నారు. ఈ కార్యక్రమం మారుమూల గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న



విద్యార్థులలోని నైపుణ్యాన్ని వెలికి తీయడానికి ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. జాతీయ స్థాయిలో ఎంపికైన ఉత్తమ ఆలోచనల రూపకల్పనకు కేంద్ర ప్రభుత్వం రూ.10,000 ల నగదు పురస్కారం ఇవ్వడంతో పాటు జిల్లా, రాష్ట్ర మరియు జాతీయస్థాయి సైన్స్ ప్రదర్శనలలో పాల్గొనే అవకాశం కల్పిస్తుందని అన్నారు. ప్రతి సంవత్సరం ఇన్స్ పైర్ అవార్డు బి మనక్ కు ఎక్స్ లెంట్ విద్యా సంస్థల , విద్యార్థినిబి విద్యార్థులు ఎంపిక కావడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎక్స్ లెంట్ విద్యాసంస్థల డైరెక్టర్లు ఖాదర్ షరీఫ్, యాకూబ్ షరీఫ్,ముక్కు నరసారెడ్డి, బండారు నరేంద్ర,, ప్రిన్సిపల్ అంకం సురేష్, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# కోరుట్ల పట్టణ భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడిగా కస్తూరి లక్ష్మీ నారాయణ

**కోరుట్ల** : ఈ రోజు కోరుట్ల పట్టణంలోని కోరుట్ల నియోజకవర్గ నాయకుడు డా, అనూప్ రావు గారి నివాసంలో నిర్వహించిన సమావేశంలో నూతన అధ్యక్షుడిగా 11వ వార్డ్ కౌన్సిలర్ కస్తూరి లక్ష్మీ నారాయణ గారిని జిల్లా అధ్యక్షులు రాచకొండ యాదగిరి బాబు గారు డా, అనూప్ రావు గారు రాష్ట్ర ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షులు రుద్ర శ్రీనివాస్ గారు లక్ష్మీనారాయణకి అధ్యక్షుడి నియామక పత్రం అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కోరుట్ల పట్టణంలో ప్రజా సమస్యలపై పోరాటం చేయాలని మున్సిపల్ లో బీజేపీ గొంతు బలంగా వినిపించాలని ఆదేశించారు, కస్తూరి లక్ష్మీ నారాయణ మాట్లాడుతు నపై నమ్మకం ఉంచి నన్ను పట్టణ అధ్యక్షుడిగా నియమించిన ఇందూరు పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్ గారికి జిల్లా అధ్యక్షులు యాదగిరి బాబు గారికి అనూప్ రావు గారికి రుద్ర శ్రీనివాస్ గారికి కృతజ్ఞతలు తెలియ చేస్తూ కోరుట్ల పట్టణంలో ప్రతి ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతానని ప్రతి ఒక్క కార్యకర్తని నాయకున్ని కలుపుకొని పని చేస్తానని చెప్పారు, ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో కోరుట్ల పట్టణ 27 వ వార్డు కౌన్సిలర్ తిరుమల వాసు మెట్పల్లి పట్టణ 26 వార్డు కౌన్సిలర్


భారతీయ జనతా పార్టీ
జగిత్యాల జిల్లా-505 327 (తెలంగాణ)
డా॥ రాచకొండ యాదగిరి బాబు
B.J.P. జగిత్యాల జిల్లా అధ్యక్షులు
Mobile: 9963888999

తేది: 20-03-2026

నియామక పత్రము

శ్రీ కస్తూరి లక్ష్మినారాయణ తండ్రి సత్తయ్య, గ్రా॥ & మం॥ కోరుట్ల, జి॥ జగిత్యాల గారిని భారతీయ జనతా పార్టీ కోరుట్ల పట్టణ అధ్యక్షునిగా నియమించడం జరిగింది.

ఈ నియామకం తక్షణం అమలులోకి వస్తుంది.

ఇట్లు

డా॥ రాచకొండ యాదగిరి బాబు
భారతీయ జనతా పార్టీ
జగిత్యాల జిల్లా అధ్యక్షులు

మరియు పట్టణ అధ్యక్షుడు బొద్ద రమేష్ పార్లమెంట్ కో కన్వీనర్ గుంటుక సదాశివ్ పట్టణ ప్రధాన కార్యదర్శిలు చెట్లపెల్లి సాగర్ ఎర్ర రాజేందర్ బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ధోనికెల నవీన్ మెట్పల్లి పట్టణ ప్రధాన కార్యదర్శి సంకట విజయ్ బీజేవైఎం పట్టణ ఉపాధ్యక్షులు రాగం శెట్టి సాయి కృష్ణ సీనియర్



నాయకులు తులసి కృష్ణ బేక్కం అశోక్ రాధారాపు సత్యనారాయణ బీజేవైఎం నాయకులు ప్రేమ్ సాగర్ రాహుల్ మరియు తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.

# మేడారం గ్రామంలో కురిసిన వర్షానికి (రాళ్ళ వర్షానికి) గ్రామంలో ఎక్కడి నీరు అక్కడే ఉండి పోయింది

**మేడారం సర్పంచ్ పీరీల భారతి - వెంకన్న వెంటనే స్పందించారు**
**ములుగు జిల్లా (ప్రతినిధి)నమస్తే భారత్**
మేడారం గ్రామంలోని నీరు చేరిన ఇండ్ల దగ్గర జీజది సహాయంతో సీసీ రోడ్డు వెంబడి కాలువ తీపించి నీరు వెళ్లే విధంగా చేశారు సీసీ రోడ్డు కింద ఉన్న మోరీలలో మట్టిని తీపించి వర్షపు నీరు సులభంగా వెళ్లే విధంగా చేశారు వర్షం కారణంగా ఇబ్బంది పడ్డ ప్రతి ఒక్కరికీ తన వంతు సాయంగా నిలిచారు రాళ్ళ వర్షాన్ని సైతం లెక్కచేయకుండా నీరు చేరిన ఇంటికి వెళ్లి ధైర్యాన్ని ఇస్తూ,తనే స్వయంగా దగ్గర ఉండి పనులు చేస్తూ ఉన్నారు అదే విధంగా ముంపు ప్రాంతాల్లో ఉన్న ప్రతి ఒక్కరినీ కలిసి వారిని సురక్షిత మైన ప్రాంతాలలో నివశించాలని






కోరారు మేడారం సర్పంచ్‌పీరీల భారతి – వెంకన్న

# యూరియా, గ్యాస్ కొరత సృష్టిస్తే కఠిన చర్యలు తప్పవు

**మెదక్ జిల్లా అదనపు కలెక్టర్ నగేష్**





**పాపన్నపేట, మార్చి 20: (నమస్తే భారత్ ప్రతినిధి)**
జిల్లాలో యూరియా, గ్యాస్ కొరతను కృత్రిమంగా సృష్టిస్తే చట్టరీత్యా కఠిన చర్యలు తప్పవని జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ హెచ్చరించారు. శుక్రవారం పాపన్నపేట మండల కేంద్రంలోని రైతు అగ్రో సెంటర్ తో పాటు ప్యాక్స్ యూరియా స్టాక్, గ్యాస్ గోదామును ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఎరువులు, మందులు, గ్యాస్ బుకింగ్ కు సంబంధించిన రికార్డులను తనిఖీ చేశారు. జిల్లాలలో ఎలాంటి ఎరువులు, మందులు, గ్యాస్ కొరత లేదని స్పష్టం చేసిన ఆయన, కొందరు వ్యాపారులు కృత్రిమ కొరత సృష్టించే ప్రయత్నాలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రైతులు, వినియోగదారులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# పేదల ఆరోగ్యం పట్ల రాష్ట్ర ప్రభుత్వం చిన్న చూపు,

**రాష్ట్ర బడ్జెట్లో వైద్య, ఆరోగ్యశాఖకు కేవలం,13,679 కోట్లు మాత్రమే కేటాయించడం అన్యాయం.**
**సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ (ప్రజాపందా) మణుగూరు డివిజన్ కార్యదర్శి ఆర్. మధుసూదన్ రెడ్డి.**

**నమస్తే భారత్: భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో (మూర్తి)**




పేదల ఆరోగ్యం పట్ల రాష్ట్ర ప్రభుత్వం చిన్న చూపు చూస్తుందని, రాష్ట్ర బడ్జెట్ లోవైద్య, ఆరోగ్యశాఖకు కేవలం 13,679 కోట్లు మాత్రమే కేటాయించడం అన్యాయం అని సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ (ప్రజాపందా) మణుగూరు డివిజన్ కార్యదర్శి ఆర్. మధుసూదన్ రెడ్డి ప్రభుత్వాన్ని విమర్శించారు. బడ్జెట్ లో వైద్య, ఆరోగ్యశాఖకు నిధుల కేటాయింపు పెంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒకపక్క రోజురోజుకు పెరుగుతున్న నిత్యావసర సరుకుల ధరల వలన పేదలు తమ జీవనాన్ని కొనసాగించడమే కష్టం అవుతున్న ప్రస్తుత పరిస్థితులలో వారు అనారోగ్యాల పాలు అయితే మూలిగే నక్కపై తాటికాయ పడ్డ చందంగా పరిస్థితి తయారవుతుందన్నారు. ప్రైవేట్ వైద్యం పేదలకు అందని ద్రాక్షలా తయారై, ప్రభుత్వ ఆసుపత్రులే వారికి ఆసరగా నిలుస్తున్నాయన్నారు. ఇలాంటి పరిస్థితులలో ప్రభుత్వ ఆసుపత్రులను బలోపేతం చేసి, పేదల ఆరోగ్యాలను కాపాడవలసిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉందన్నారు. రాష్ట్ర బడ్జెట్లో వైద్య ,ఆరోగ్యశాఖకు నిధుల కేటాయింపు పెంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# ముస్లిం సోదర,సోదరీమణులకు రంజాన్ పర్వదిన శుభాకాంక్షలు : ఎస్పీ రోహిత్ రాజు

**నమస్తే భారత్ భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో (మూర్తి)**
ముస్లిం సోదర సోదరీమణులకు జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ముస్లిం సోదరులు ఈ పవిత్ర పండుగను కుటుంబ సభ్యులతో కలిసి అనందంగా జరుపుకోవాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షించారు. రంజాన్ మాసంలో ముస్లీం సోదరులు చేసిన కఠిన ఉపవాస దీక్షలను ఈద్-ఉల్-ఫితర్ పండుగతో ముగిస్తారని అన్నారు. ఈ రంజాన్ పండుగ సందర్భంగా ప్రజలందరూ సోదర భావాన్ని కలిగియుండి సుఖసంతోషాలతో,ఆయురారోగ్యాలతో సంతోషంగా గడపాలని కోరారు.




# నేడు నాగ్సన్ పల్లి ఉమాకేదారేశ్వర స్వామీ ఆలయ 43వ వార్షికోత్సవం

**పాపన్నపేట", మార్చి 20:(నమస్తే భారత్ ప్రతినిధి)**



నేడు పాపన్నపేట మండల పరిధిలోని నాగ్సన్ పల్లి గ్రామ ఉమాకేదారేశ్వర స్వామీ ఆలయ 43వ వార్షికోత్సవం నిర్వహిస్తున్నట్లు ఆలయ పూజారి సంతాయిపేట రాజ శేఖర్ శర్మ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వార్షికోత్సవం సందర్భంగా ఉదయం స్వామీ వారికి పుణ్యహ వచనం,రుద్రాభిషేకం,లక్ష పుష్పార్చన,కుంకుమార్చన,మంగళహారతి తదితర పూజ కార్యక్రమాలు నిర్వ హిస్తున్నామన్నారు. వార్షికోత్సవం సందర్భంగా భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు.పాపన్నపేట మండల పరిధిలోని ఆయా గ్రామాలకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో తరలి వచ్చి స్వామీవారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించాలని ఆయన కోరారు.

# పీడీఎస్ బియ్యం పట్టివేత.




**, మెదక్ జిల్లా. పాపన్నపేట, మార్చ, 20, (నమస్తే భారత్ ప్రతినిధి)**
అక్రమంగా తరలిస్తున్న పీడీఎస్ (చౌకబియ్యం) బియ్యం పట్టుకున్నట్లు ఎస్సై శ్రీనివాస్ గౌడ్ పేర్కొన్నారు.శుక్రవారం పాపన్నపేట శివారులో మెదక్ వైపు నుంచి బొడ్మట్ పల్లి వైపు వెళ్తున్న ఓ వ్యాన్ ను తనిఖీ చేయగా అందులో ఉన్న సుమారు 224 క్వింటాళ్ల పీడీఎస్ (చౌకబియ్యం) బియ్యం పట్టుకొని పోలీస్ స్టేషన్ కు తరలించారు.పౌరసరఫరాల శాఖ అధికారులకు సమాచారం అందించడంతో వారు అక్కడికి చేరుకొని పంచనామా నిర్వహించారు.వారి ఫిర్యాదు మేరకు బియ్యం తరలిస్తున్న అశోక్, డ్రైవర్ వెంకట్ రెడ్డిలపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై పేర్కొన్నారు.ఎక్కడైనా పీడీఎస్ బియ్యం రవాణా చేస్తే చట్టపరంగా చర్యలు తప్పవని ఎస్సై శ్రీనివాస్ గౌడ్ హెచ్చరించారు.

శనివారం, మార్చి 21, 2026

నమస్తే భారత్
తెలుగు దినపత్రిక
NAMASTHE BHARAT TELUGU DAILY



# మంత్రి వాకిటి శ్రీహరి ఇంటిని ముట్టడించిన ఆశా కార్యకర్తలు



**నారాయణపేట :** తమ డిమాండ్లు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ నారాయణపేట జిల్లా మక్తల్ పట్టణంలోని రాష్ట్ర పశు సంవర్ధక శాఖ మంత్రి వాకిటి శ్రీహరి ఇంటిని సీఐటీయూ ఆధ్వర్యంలో ఆశా కార్యకర్తలు ముట్టడించారు.ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఆశ కార్యకర్తలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలనే కోరుతూ పెద్ద సంఖ్యలో ఆశా కార్యకర్తలు అక్కడికి చేరుకుని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కొన్ని రోజులుగా ఆశా కార్యకర్తల సమస్యలపై పోరాటాలు చేస్తున్నా గాని ప్రభుత్వం పట్టించుకోవడం లేదని సీఐటీయూ నాయకులు ఆరోపించారు.ఆశా వర్కర్లకు రూ. 18 వేలు వేతనం వెంటనే అమలు చేయాలని, ఆశా వర్కర్లకు ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. పర్మినెంట్ ఉద్యోగులుగా గుర్తించాలని, ఆశా వర్కర్లపై పెరుగుతున్న పనిభారం తగ్గించి, అదనపు భత్యాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం అమలు చేస్తున్న అన్ని సంక్షేమ పథకాల ప్రయోజనాలను ఆశా వర్కర్లకు కూడా వర్తింపజేయాలన్నారు. గర్భిణిలు, శిశు సంరక్షణలో కీలక పాత్ర పోషిస్తున్న ఆశాలకు ప్రత్యేక గౌరవ వేతనం ఇవ్వాలి. ప్రమాద బీమా, ఆరోగ్య బీమా, పెన్షన్ వంటి సదుపాయాలు కల్పించాలన్నారు.

# నిరంకుశ నిజాం గడీలను గడగడలాడించిన పోరాట యోధుడు కామ్రేడ్ జాటోత్ ఠాణు నాయక్:టేకులపల్లిలో 76వ వర్ధంతి వేడుకలు



**నమస్తే భారత్:టేకులపల్లి, మార్చి 20**'శరీరాన్ని హతమార్చగలరు కానీ,ఆయన రగిల్చిన ఆశయ జ్యోతిని ఎవరూ ఆర్పలేరు"అని నాయకులు ఈ సందర్భంగా ఉద్ఘాటించారు"తెలంగాణ నేల మీద నిరంకుశత్వానికి వ్యతిరేకంగా ఎగిసిన విప్లవ కెరటం, భూమి కోసం,భుక్తి కోసం సాగిన సాయుధ రైతాంగ పోరాట ధ్రువతార కామ్రేడ్ జాటోత్ ఠాణు నాయక్ 76వ వర్ధంతి వేడుకలు టేకులపల్లి మండల కేంద్రంలో ఘనంగా జరిగాయి.లంబాడి హక్కుల పోరాట సమితి (ఎల్ హెచ్ పి ఎస్) ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో నాయకులు ఠాణు నాయక్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా లంబాడి హక్కుల పోరాట సమితి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు భూక్యా లాలు నాయక్ మాట్లాడుతూ,ఠాణు నాయక్ కేవలం ఒక వ్యక్తి కాదని,అణచివేతకు వ్యతిరేకంగా పుట్టిన ఒక మహా శక్తి అని కొనియాడారు.1940వ దశకంలో నిజాం నవాబుల నిరంకుశ పాలనలో,రజాకార్ల అరాచకాలు పెచ్చుమీరిన తరుణంలో,జనగామ తాలూకాలో పేద గిరిజన కుటుంబంలో జన్మించిన ఠాణు నాయక్ చిన్నతనం నుంచే అన్యాయాన్ని ఎదిరించారు.నాడు దొరలు,దేశ్‌ముఖ్‌లు ప్రజలను వెట్టి చాకిరి చేయిస్తూ,అక్రమంగా భూములను లాక్కుంటున్న సమయంలో ఠాణు నాయక్ గిరిజన రైతాంగాన్ని ఏకం చేశారు. "దున్నేవాడికే భూమి..మా ఊళ్ళో మా రాజ్యం" అనే నినాదంతో దొరల గడీలపై దాడులకు నాయకత్వం వహించారు.ఠాణు నాయక్ పెరుగుతున్న ప్రజాదరణను చూసి భయపడిన భూస్వాములు,ఆయనను అడ్డు తొలగించుకోవాలని కుట్ర పన్నారు.1950 మార్చి 19న మొండ్రాయి గడి వద్ద దొరల అద్దె గూండాలు ఆయనను అత్యంత క్రూరంగా,అమానుషంగా హత్య చేశారు.చాకలి ఐలమ్మ,దొడ్డి కొమరయ్య వంటి వీరులతో కలిసి తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో ఠాణు నాయక్ పోషించిన పాత్ర చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించదగినది.గిరిజన బిడ్డలు అడవి బిడ్డలుగానే కాకుండా,రాజకీయ అధికారం వైపు అడుగులు వేయడానికి ఆనాడే ఆయన బాటలు వేశారని వక్తలు గుర్తుచేశారు.ఈ కార్యక్రమంలో లంబాడి హక్కుల పోరాట సమితి మండల అధ్యక్షుడు మూడ్ హుస్సేన్ నాయక్,అజ్మీరా రమేష్,బానోత్ బాద్రు నాయక్,దేవా,రాజు,అజ్మీరా గణేష్,ఇస్లావత్ చందా,భూక్యా దాల్సింగ్ మరియు భారీ సంఖ్యలో గిరిజన యువకులు,పెద్దలు పాల్గొన్నారు.ఠాణు నాయక్ ఆశయాల సాధనే లక్ష్యంగా,హక్కుల పోరాటాన్ని ముందుకు తీసుకెళ్తామని ఈ సందర్భంగా వారు ప్రతిజ్ఞ చేశారు.

# బీసీల ఆగ్రహం చూస్తారు.. ప్రభుత్వంపై గంగుల కమలాకర్ ఫైర్



**హైదరాబాద్, మార్చి 20:** తెలంగాణ శాసనసభలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన వార్షిక బడ్జెట్‌పై బీఆర్ఎస్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ తీవ్ర విమర్శలు గుప్పించారు. శుక్రవారం అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద ఎమ్మెల్యే మాట్లాడుతూ.. బీసీలకు కేటాయించాల్సిన రూ.20 వేల కోట్ల బడ్జెట్ ఎటు పోయిందని ప్రశ్నించారు. ప్రభుత్వం బీసీల గొంతు కోసిందని.. వారిని మోసం చేసిందని ఆరోపించారు. తులం బంగారం ఇస్తామని ఇవ్వకుండా చెవిలో పూలు పెట్టారని విమర్శించారు. ప్రభుత్వ డొల్లతనం స్పష్టంగా కనిపిస్తోందని అన్నారు.గతంలో కేసీఆర్ ప్రభుత్వం రేషన్ కార్డులు ఇచ్చిందని మంత్రి ప్రకటించారని.. ఇప్పుడేమో కేసీఆర్ కొత్త రేషన్ కార్డులు ఇవ్వలేదని అబద్ధాలు చెప్పడం హాస్యాస్పదమని వ్యాఖ్యానించారు. ఎస్సీ, ఎస్టీ, మైనార్టీల బడ్జెట్‌లో కోతల విధించారని.. ఇంతలా కోతల విధించిన బడ్జెట్‌ను ఇప్పుడే చూస్తున్నానని విమర్శించారు. బీసీల ఆత్మగౌరవ భూములను లాగే ప్రయత్నాలు చేస్తున్నారని.. బీసీల చెవిలో పువ్వులు పెట్టి మోసం చేశారని ఆరోపించారు. త్వరలోనే బీసీల ఆగ్రహం చూస్తారని ఎమ్మెల్యే గంగుల కమలాకర్ హెచ్చరించారు.

# కుంభకోణాల కోసమే ఈ బడ్జెట్.. ప్రజాప్రయోజనం ఏదీ లేదు



**: మాజీ మంత్రి జగదీష్ రెడ్డి**

**హైదరాబాద్ :** బడ్జెట్ మొత్తం మోసమని, అన్ని వర్గాల ప్రజల చెవిలో కాంగ్రెస్ ప్రభుత్వం పువ్వులు పెట్టిందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి విమర్శిoచారు. బడ్జెట్ మొత్తంలో ఎక్కడ కూడా ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చే అంశమే లేదన్నారు. ఆరు గ్యారంటీల ఊసే తీయలేదని మండిపడ్డారు. కేవలం కుంభకోణాల కోసమే కాంగ్రెస్ సర్కారోళ్లు ఈ బడ్జెట్ పెట్టుకున్నరని ఆరోపించారు.నిరుద్యోగ సమస్య, ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలపై బడ్జెట్‌లో ఎలాంటి అంశం లేదని విమర్శించారు. రైతు భరోసాను ఇచ్చిన మాట ప్రకారం ఈ సారైనా ఎకరానికి రూ.15 వేలకు పెంచుతారని ఆశించామని, కానీ ఊసే తీయలేదని ఆవేదన వ్యక్తంచేశారు. ఆఖరికి ఆ రూ.12 వేల చొప్పున కూడా ఎప్పుడు ఇస్తారో చెప్పలేదని ధ్వజమెత్తారు. రైతులకు ఏడాదికి రూ.12 వేల అంశం కూడా ఉత్తమాటగానే మిగిలిపోయిందని విమర్శి oచా రు.ఇక మహిళకు నెలకు రూ.2500 ఇస్తామని ఎన్నికల సందర్భంగా రేవం త్‌రెడ్డి తోసహా కాంగ్రెస్ నేతలు జోరుగా ప్రచారం చేశారని, కానీ అధికారంలోకి వచ్చి రెండు న్నరేళ్లు అవు తున్నా ఆ హామీని నెరవేర్చలేదని జగదీష్ రెడ్డి వ్యాఖ్యానించారు. ఇది ఆడబిడ్డలను దగా చేయ డమే నని మండిపడ్డారు. వృద్ధ్యాప్య పిం చన్‌లు, వికలాంగ పించన్‌ల విషయంలో కూ డా ప్ర భుత్వం మాటతప్పిందని విమర్శిం చారు. వృ ద్ధులకు రూ.4 వేలు, వికలాంగులు రూ.6 వే లు ఇస్తామని చెప్పి మోసంచేశారని ఆగ్రహించారు.

# కల్తీ చేస్తే కఠిన చర్యలు.. డీసీపీ గైక్వాడ్ వైభవ్ హెచ్చరిక



**హైదరాబాద్:** నగరంలో ఆహార కల్తీపై కట్టుదిట్టమైన చర్యలకు పోలీసులు శ్రీకారం చుట్టారు. హైదరాబాద్ ఫుడ్ అడల్ట్రేషన్ సర్వైలెన్స్ టీమ్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా టాస్క్ ఫోర్స్ డీసీపీ గైక్వాడ్ వైభవ్..ూదీచీతో మాట్లాడుతూ కీలక విషయాలు వెల్లడించారు.ఈ ప్రత్యేక బృందంలో టాస్క్ ఫోర్స్ పోలీసులు, లా అండ్ ఆర్డర్ సిబ్బంది కలిసి సుమారు 32 మంది సభ్యులు ఉంటారని గైక్వాడ్ వైభవ్ తెలిపారు. వీరు జీహెచ్ఎంసీ ఫుడ్ ఇన్స్పెక్టర్లతో కలిసి నగరవ్యాప్తంగా జాయింట్ రైడ్స్ నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ప్రస్తుతం మార్కెట్‌లో ఆహార పదార్థాల్లో కల్తీ ఎక్కువగా జరుగుతోందని.. ముఖ్యంగా పాలు, నాన్-వెజ్ కల్తీ చేస్తున్నారని ఆయన వెల్లడించారు. ప్రజల ఆరోగ్యానికి ముప్పుగా మారుతున్న ఈ సమస్యను అరికట్టేందుకు కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు.కల్తీ ఆహార పదార్థాలను తయారు చేసి విక్రయించే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని, పదే పదే ఇలాంటి కార్యకలాపాల్లో పట్టుబడితే పీడీ యాక్ట్ కింద కేసులు నమోదు చేస్తామని ఆయన హెచ్చరించారు. అంతేకాకుండా, కల్తీ ఆహారం విక్రయించే దుకాణాలను సీజ్ చేసే చర్యలూ చేపడతామని తెలిపారు. కల్తీ ఆహార పదార్థాల గురించి సమాచారం ఉంటే వెంటనే 8712661212 నంబర్‌కు వివరాలు అందించవచ్చని సూచించారు.

# చట్టసభల్లో చర్చ అంటేనే ప్రభుత్వం లాగు తడుస్తోంది.. మధుసూదనాచారి ఎద్దేవా



**హైదరాబాద్, మార్చి 20:**చట్టసభల్లో చర్చ అంటేనే ప్రభుత్వం లాగు తడుస్తోందని మండలిలో ప్రతిపక్ష నేత మధుసూదనచారి ఎద్దేవా చేశారు. ప్రతిపక్షాలు లేవనెత్తిన అంశాలకు అసెంబ్లీలో జవాబు ఇవ్వని పరిస్థితి ఉందని విమర్శించారు. ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం సిద్ధంగా ఉండటం లేదని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిపక్షాలను బుల్డోజ్ చేస్తుందని మధుసూ దనచారి మండిపడ్డారు. ప్రతిపక్షాలు అడిగిన ఏ ఒక్కదానికీ జవాబివ్వని పరిస్థితి ఉందని విమర్శించారు. మేం లేవనెత్తిన అంశలపై పలాయనం చిత్తగించడం కనిపిస్తోందని అన్నారు. ఎగవేతలు, ఎదురుదాడి, అబద్ధాలు చెబుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. చరిత్రలో ఇంత బాధ్యతారాహిత్యమైన ప్రభుత్వాన్ని ఎప్పుడూ చూడలేదని అన్నారు. అసెంబ్లీలో ముఖ్యమంత్రి బాధ్యతారాహిత్యంగా మాట్లాడారని అన్నారు. ప్రజలకు జరుగుతున్న అన్యాయంపై ప్రభుత్వాన్ని చీల్చి చెండాడుతామని హెచ్చరించారు.

# తెలంగాణ శాసనసభ సోమవారానికి వాయిదా



**హైదరాబాద్, మార్చి 20:** తెలంగాణ శాసనసభ వాయిదా పడింది. ఈరోజు సభలో 2026-27 ఆర్థిక సంవత్సరానికి గాను వార్షిక బడ్జెట్‌ను డిప్యూటీ సీఎం, ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క ప్రవేశపెట్టారు. రూ.3,24,234 కోట్ల భారీ బడ్జెట్‌ను అసెంబ్లీలో ప్రవేశపెట్టారు ఆర్థిక మంత్రి. ఈ బడ్జెట్‌లో వ్యవసాయం, విద్య, ప్రజా క్షేమం, సామాజిక న్యాయానికి పెద్దపీట వేసింది సర్కార్. దేశంలోనే తెలంగాణను అన్ని రంగాల్లో నెంబర్ వన్ స్థానంలో నిలబెట్టడమే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని భట్టి స్పష్టం చేశారు. 'మేం పాలకులం కాదు.. ప్రజలకు సేవకులం' అని భట్టి విక్రమార్క తెలిపారు. బడ్జెట్ ప్రసంగం పూర్తి అయిన అనంతరం స్పీకర్ సభను సోమవారానికి వాయిదా వేశారు.

కాగా... ఆర్థికమంత్రి భట్టి విక్రమార్క బడ్జెట్ ప్రసంగం కొనసాగతుండగానే సభ నుంచి బీఆర్ఎస్ వాకౌట్ చేసింది. అన్ని వర్గాలను మోసం చేశారంటూ.. చెవిలో పూలు పెట్టుకుని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు నిరసన తెలిపారు. బడ్జెట్ ప్రతులను చించివేశారు. బడ్జెట్ మొత్తం మోసం.. మోసమంటూ బీఆర్ఎస్ సభలో నిరసనలు తెలిపింది. ఆరు గ్యారంటీలకు బడ్జెట్‌లో కేటాయింపులు లేవంటూ బీఆర్ఎస్ నేతలు సభ నుంచి వాకౌట్ చేశారు.బడ్జెట్ ప్రతులను చించడం బాధాకరం: దానం నాగేందర్సభ నుంచి బీఆర్ఎస్ నేతల వాకౌట్‌పై ఎమ్మెల్యే దానం నాగేందర్ స్పందించారు. మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో ఆయన మాట్లాడుతూ.. బడ్జెట్ ప్రసంగం ముగిసే వరకు ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క నీళ్లు కూడా తాగలేదన్నారు. కానీ బీఆర్ఎస్ నేతలు మాత్రం బడ్జెట్‌ను విమర్శిస్తూ చెవిలో పువ్వులు పెట్టుకొని వెళ్లిపోయారని మండిపడ్డారు. మాజీ మంత్రి హరీశ్ రావు బడ్జెట్ ప్రతులను చించివేయడం బాధాకరమన్నారు. ఈ బడ్జెట్ పేదలు, బీసీ, ఎస్సీ, విద్యార్థులకు ఉపయోగకరమైనదన్నారు. పేదలు, విద్యార్థుల గురించి మాట్లాడే సమయంలోనే బీఆర్ఎస్ వాళ్లు వెళ్లిపోయారని ఎమ్మెల్యే దానం నాగేందర్ పేర్కొన్నారు.

# మద్యం కుంభకోణం కేసులో అవినాశ్ రెడ్డికి బెయిల్



**న్యూఢిల్లీ, మార్చి 20:** ఆంధ్రప్రదేశ్ మద్యం కుంభకోణం కేసులో కీలక నిందితుడైన ముప్పిడి అవినాశ్ రెడ్డికి సుప్రీం కోర్టులో ఊరట లభించింది. అవినాశ్‌కు సుప్రీం కోర్టు రెగ్యులర్ బెయిల్‌ను మంజూరు చేసింది. మద్యం కుంభకోణం కేసులో ఏ–7గా ఉన్న అవినాశ్ రెడ్డిని ప్రత్యేక దర్యాప్తు బృందం మూడు రోజుల పాటు కస్టడీలోకి తీసుకుంది. కోర్టు అనుమతితో జరిగిన ఈ విచారణలో అవినాశ్ కీలక విషయాలు వెల్లడించినట్లు సమాచారం.మద్యం కుంభకోణంలో కసిరెడ్డి రాజశేఖర్ రెడ్డి పాత్ర, అంతిమ లబ్ధిదారుడికి సంబంధించిన విషయాలపై అవినాశ్ రెడ్డి వివరాలు చెప్పినట్లు తెలుస్తోంది. ఈ స్కామ్‌లో రాజ్ కసిరెడ్డి ప్రధాన నిందితుడిగా ఉండగా, అవినాశ్ రెడ్డి ఆర్థిక నియంత్రణ, లావాదేవీలలో ముఖ్యపాత్ర వహించినట్లు ఆరోపణలు ఉన్నాయి.

ఈ కేసుకు సంబంధించి విచారణ ఇంకా కొనసాగుతోంది.

# పల్నాడు, సింహాద్రి ప్రయాణికులకు రైల్వే గుడ్ న్యూస్, ఇక నుంచి

**అమరావతి :**రైల్వే శాఖ కీలక నిర్ణయం తీసుకుంది. ప్రయాణీకుల డిమాండ్ కు అనుగుణంగా రైల్వే ఈ మధ్య కాలంలో కొత్త మార్పులు తీసుకొస్తోంది. తెలుగు రాష్ట్రాల్లో రైల్వే సదు పాయాల కల్పన విషయంలో ప్రాధాన్యత పెరిగింది. కొత్తగా వందేభారత్ రైళ్ల కేటా యింపు పైన కసరత్తు జరుగుతోంది. రైల్వే శాఖ కొత్తగా ప్రారంభించిన వందేభారత్ స్లీపర్ త్వరలోనే ఒకటి మనకు కేటాయించనున్నారు. కాగా, ఇదే సమయంలో పల్నాడు, సింహాద్రి ఎక్స్‌ప్రెస్ రైళ్ల ప్రయాణీకులకు తాజాగా రైల్వే శాఖ గుడ్ న్యూస్ చెప్పింది. కీలక మార్పులు తీసుకొచ్చింది.రైల్వే శాఖ కీలక ప్రకటన చేసింది. నిత్యం రద్దీగా నడిచే పల్నాడు, సింహాద్రి ఎక్స్‌ప్రెస్ రైళ్లల్లో తాజాగా మరో సదుపాయం కల్పించింది. గుంటూరు–వికారాబాద్ మధ్య నడిచే పల్నాడు ఎక్స్‌ప్రెస్ తో సహా గుంటూరు– విశాఖ మధ్య నడుస్తున్న సింహాద్రి ఎక్స్‌ప్రెస్ లో ఇప్పటి వరకు ఏసీ ఛైర్ కార్, సెకండ్ సిట్టింగ్ సదుపాయం మాత్రమే ఉంది. నిత్యం ఈ రెండు రైళ్లల్లో అటు సికింద్రాబాద్, ఇటు విశాఖ వెళ్లే వారు పెద్ద సంఖ్యలో ప్రయాణాలు చేస్తారు. ఈ రైళ్లు ప్రారంభం నుంచి ఆక్యుపెన్సీ రేషియో ఎక్కడా తగ్గలేదు. ఈ రెండు రైళ్ల హాల్టింగ్ స్టేషన్లు ప్రయాణీకులకు సౌకర్యవంతంగా ఉండటంతో వీటిల్లో ప్రయాణానికి ప్రాధాన్యత ఇస్తున్నారు. దీంతో, ఈ రెండు రైళ్ల కు వస్తున్న ఆదరణ.. ప్రయాణీకుల డిమాండ్ మేరకు రైల్వే శాఖ కీలక నిర్ణయం తీసుకొంది. ఈ కొత్త నిర్ణయం వచ్చే వారం నుంచి అమలు చేయనున్నట్లు అధికారులు వెల్లడించారు.రైల్వే శాఖ తాజా నిర్ణయంతో

ఇప్పటి వరకు ఈ రెండు రైళ్లల్లో ఛైర్ కార్, సెకండ్ సీటింగ్ మాత్రమే అందుబాటులో ఉండటంతో సీనియర్ సిటిజెన్స్, మహిళలు కూర్చొని ప్రయాణం చేయాల్సి రావటం ఇబ్బంది కరంగా మారుతోంది. దీంతో.. ఈ రెండు రైళ్లల్లో కొత్తగా త్రీటైర్ ఏసీ కోచ్ అదనంగా ఏర్పాటు చేస్తూ తాజాగా రైల్వే శాఖ నిర్ణయం తీసుకుంది. ఈ నెల 23 నుంచి పల్నాడు ఎక్స్‌ప్రెస్ లో, అదే విధంగా 24, 25



తేదీల నుంచి సింహాద్రి ఎక్స్‌ప్రెస్ కి 3 ఏసీ బోగీ అందుబాటులోకి రానుంది. దీనికి సంబంధించి రిజర్వేషన్ సౌకర్యం ప్రారంభిస్తున్నారు.దీని ద్వారా ఈ రెండు రైళ్లల్లో ఇక సీనియర్ సిటిజెన్స్ ప్రయాణం లో వెసులు బాటు కలుగుతుందని అధికారులు భావిస్తున్నారు. నిత్యం రద్దీగా ఉండే ఈ రైళ్లకు ప్రస్తుతం ఒక త్రీ టైర్ ఏసీ కోచ్ ఏర్పాటు చేస్తున్నఅధికారులు...

ప్రయాణీకుల నుంచి వచ్చే డిమాండ్ కు అనుగుణంగా మరిన్ని పెంపు నిర్ణయం తీసుకుంటామని వెల్లడించారు.

# ఏపీలో ఆ ప్రాంతానికి పులి, స్థానికుల భయం.. రంగంలోకి హనుమాన్ బృందాలు

**అమరావతి :**ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అటవీ సరిహద్దు గ్రామాలలో ఇటీవల పెద్ద పులులు హల్చల్ చేస్తున్నాయి. పాడి పశువులపై దాడులు చేస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నాయి. తాజాగా పులి పోలవరం జిల్లా రంపచోడవరం మండలానికి సరిహద్దు గ్రామాలలో సంచారం చేస్తున్నట్టు అధికారులు గుర్తించారు. అయితే పులి సంచారం పై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి, పోలవరం జిల్లా జాయింట్ కలెక్టర్ బచ్చు స్మరణ్ రాజ్ పేర్కొన్నారు.

రంపచోడవరం డివిజన్ లో పులి సంచారం.. అధికారులు అలెర్ట్రంపచోడవరం డివిజన్ పరిధిలో కొన్ని ప్రాంతాలలో పులిసంచారం గుర్తించబడినదన్నారు. అదేవిధంగా పులి కదలికలను అటవీ శాఖ అధికారులు సిబ్బంది నిరంతరం పర్యవేక్షిస్తూ, ప్రజల భద్రత కోసం అవసరమైన అన్ని చర్యలు చేపట్టడం జరిగిందని, అదేవిధంగా పులి సంచారం దాని సహజ ప్రవర్తనలో భాగమే అన్నారు. కాబట్టి భయభ్రాంతులకు గురికాకుండా జాగ్రత్తలు పాటించడం మరియు సహకారం అంది



ంచడం అత్యంత అవసరమని అన్నారు .ప్రజలకు అధికారుల సూచనలుఈ ప్రాంత ప్రజలు ముఖ్యంగా ఉదయం మరియు సాయంత్రం సమయంలో అడవి ప్రాంతాలకు ఒంటరిగా వెళ్లవద్దని అన్నారు. పులిని దగ్గరగా చూడడం, వెంటపడడం లేదా ఫోటోలు తీయడం చేయవద్దని అదేవిధంగా పశువులను రాత్రి సమ యంలో సురక్షితంగా ఉండే విధంగా పశువుల రైతులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు.అడవి ప్రాంతాలలో పిల్లలు మరియు వృద్ధులు ఒంటరిగా తిరగకుండా జాగ్రత్త ఉండాలని అన్నారు.పులి సంచారంపై ఎప్పటికప్పుడు అలెర్ట్ ఇవ్వాలని అధికారులకు ఆదేశం

పులి కనిపించిన వెంటనే సమీప అటవీ శాఖ అధికారులను,సిబ్బంది లేదా స్థానిక అధికారులకు సమాచారం ఇవ్వాలని అన్నారు. ఈ ప్రాంతంలోని ప్రజలకు పోలీసు శాఖ, అటవీ శాఖ అధికారులు సిబ్బంది పులి సంచారంపై ఎప్పటికప్పుడు జాగ్రత్తలపై అవగాహన కల్పించాలని అన్నారు. ఈ ప్రాంతంలోని ప్రజలు అడవులకు ఒంటరిగా వెళ్లకుండా అవగాహన కల్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. రంగంలో హనుమాన్ బృందాలుపులి సంచారం పై కొన్ని వదంతులు నమ్మవద్దని అన్నారు. పులిని ప్రేరేపించకుండా అదేవిధంగా ఇబ్బంది పెట్ట చర్యలు చేయకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని పోలీస్ శాఖ అధికారులను ఆదేశించారు. పోలీస్ శాఖ అధికారులు సిబ్బంది ఎప్పటికప్పుడు పులిని పర్యవేక్షిస్తూ పట్టుకునే ప్రయత్నం చెయ్యాలన్నారు. హనుమాన్ బృందాలు సైతం ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో పులిపాక ముద్రల ఆధారంగా అది ఏ దిశగా వెళుతుందో, ఆ దిశగా పులి కోసం గాలింపు ముమ్మరం చేశారు.

చెందవద్దన్నారు.

# ఆస్తుల పంపకం ఎప్పుడూ జరగలేదు.. వైఎస్ జగన్ తల్లి విజయమ్మ సంచలన స్టేట్‌మెంట



**అమరావతి :** ఆంధ్ర ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి సతీమణి వైఎస్ విజయలక్ష్మి సంచలన వ్యాఖ్యలు చేశారు. వైఎస్ మరణం వరకూ ఉన్న ఆస్తులన్నీ కుటుంబ ఆస్తులేనని, ఆస్తుల పంపకం ఎప్పుడూ జరగలేదని స్పష్టం చేశారు. ఈ మేరకు శుక్రవారం వైఎస్ఆర్ కుటుంబ ఆస్తులపై నోటరీచేసిన స్టేట్‌మెంట్‌ను ఆమె రిలీజ్ చేశారు.ఇటీవల వైసీపీ నాయకులు కొందరూ వైఎస్ ఆస్తులపై చేస్తున్న ప్రకటనకు ఆమె స్పందించారు. ఆస్తులు నలుగురు మనుమలకు సమా నంగా పంచాలని వైఎస్ఆర్ ఉద్దేశ్యమని, ఈ విషయం వైఎస్ఆర్ దగ్గర వాళ్లందరికీ తెలిసిన వాస్తవమిదని వెల్లడించారు. ఎంవోయూలో రాసిన ప్రతి ఆస్తి షర్మిలకు చెందాల్సినవేనని ,సరస్వతి సిమెంట్‌తో సహా ఎంవోయూలో ఏని యెలహంక ల్యాండ్ కూడా షర్మిలదేనని తెలిపారు.ఇచ్చాను అని చెప్తున్న డబ్బు షర్మిల వాటాకు వచ్చిన డివిడెండ్ మాత్రమేనని అన్నారు. ఆస్తుల విషయంలో జగన్ తన మేనల్లుడికి, మేనకోడలికి అన్యాయం చేశాడని ఆరోపించారు. ఎప్పటికైనా న్యాయం చేస్తాడని తల్లిగా ఆశిస్తున్నానని తెలిపారు. ఇప్పుడు షర్మిలకు ఇచ్చిన ఆస్తుల లాంటివి జగన్‌కు కూడా ఇచ్చారని వెల్లడించారు.నిజం ఏమిటో నా దేవుడికి, నా కొడుకుకు కూడా తెలుసు.

# ఉత్తరాంధ్ర ప్రజలకు తీపికబురు.. విశాఖపట్నం రైల్వే జోన్ పై కేంద్రమంత్రి ప్రకటన

**విశాఖపట్నం:**త్తరాంధ్ర ప్రజల చిరకాల వాంఛ అయిన విశాఖపట్నం రైల్వే జోన్ త్వరలో ప్రారంభం కానుందని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు వెల్లడించారు. నేడు శ్రీకాకుళం జిల్లా కోటబొమ్మాళి మండలం హరిశ్చంద్రపురం రైల్వే స్టేషన్‌లో విశాఖ–గుణపూర్ ప్యాసింజర్ రైలు హాల్ట్‌ను రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడుతో కలిసి ఆయన ప్రారంబి ంచారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధిలో రైల్వే కీలక పాత్రఈ సందర్భంగా కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు మాట్లాడుతూ, గత ఇరవై ఏళ్లుగా ఈ ప్రాంత ప్రజలు కోరుకుంటున్న రైల్వే సౌకర్యాలు ఇప్పుడు అందుబాటులోకి రావడం తమకు ఎంతో గర్వకారణమని పేర్కొన్నారు. ఏపీలో రైల్వే పురోగతి కూటమి ప్రభుత్వ హయాంలో ఉందన్నారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధిలో రైల్వే హాల్ట్‌లు కీలక



పాత్ర పోషిస్తాయని అన్నారు అన్ని వర్గాలకు మేలు,డబ్బులు ఆదారైల్వేలు అవసరం అయిన చోట్ల హాల్టింగ్ పాయింట్స్ ఏర్పాటు చేయటం ద్వారా విద్యార్థులు, ఉద్యోగులు, వ్యాపారులు ప్రయాణ సౌకర్యాలను సులభంగా పొందడంతో పాటు ఖర్చు కూడా గణనీయంగా

తగ్గుతుందని మంత్రి తెలిపారు.

# క్యూలైన్ నిర్వహణలో ఇకపై..



**తిరుమల:**ప్రఖ్యాత పుణ్యక్షేత్రం తిరుమలలో భక్తుల రద్దీలో మార్పు లేదు. తాకిడి కొనసాగుతోంది. బుధవారం నాడు 72,332 మంది స్వామివారిని దర్శించుకున్నారు. వారిలో 21,852 మంది తలనీలాలు సమర్పించారు. తమ మొక్కులు చెల్లించుకున్నారు. ఆ ఒక్క రోజే హుండీ ద్వారా 3.53 కోట్ల రూపాయల ఆదాయం తిరుమల తిరుపతి దేవస్థానానికి అందింది. వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 17 కంపార్టుమెంట్లల్లో భక్తులు వేచి ఉన్నారు. టోకెన్ లేని భక్తులకు శ్రీవారి సర్వ దర్శనానికి 10 నుంచి 12 గంటల సమయం పట్టింది.తిరుమలకు విచ్చేసే భక్తులకు నిస్వార్థంగా సేవలందిస్తున్న శ్రీవారి సేవకులు భక్తుల సౌకర్యాల మెరుగుదలకు తమ సూచనలు కూడా ఇవ్వాలని టీటీడీ కార్యనిర్వహణాధికారి ముద్దాడ రవిచంద్ర తెలిపారు. గురువారం తిరుమలలోని శ్రీవారి సేవా సదన్–2ను సందర్శించారు. టీటీడీ ఈవోగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత శ్రీవారి సదన్ కు రావడం ఇదే తొలిసారి. ఈ సందర్భంగా వారితో సమావేశం అయ్యారు. వారికి దిశానిర్దేశం చేశారు.అన్నప్రసాదం, పరిశుభ్రత, క్యూలైన్ నిర్వహణ తదితర అంశాలపై వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. క్యూలైన్ లల్లో భక్తులకు ప్రత్యక్షంగా సేవలందించే శ్రీవారి సేవకులు వారి సమస్యలను బాగా అర్థం చేసుకోగలరని, అందువల్ల వారు అందించే సూచనలు ఎంతో విలువైనవని ఈవో పేర్కొన్నారు. సేవకులు అందించే ఫీడ్‌బ్యాక్ భక్తుల సౌకర్యాల అభివృద్ధికి, వ్యవస్థను మరింత సమర్థవంతంగా తీర్చిదిద్దడానికి కీలకంగా ఉపయోగప డుతుందని ఆయన తెలిపారు.అంతకముందు ఈవో సేవా సదన్–2లోని రిసెప్షన్, వెరిఫికేషన్, రిజిస్ట్రేషన్ కౌంటర్లను సందర్శించి, సేవకులకు అందిస్తున్న సౌకర్యాలను పరిశీలించారు. అలాగే హాల్స్‌ను తనిఖీ చేశారు. అనంతరం కొంతమంది సేవకులతో మాట్లాడగా వారికి అందుతున్న సౌకర్యాలపై సేవకులు సంతృప్తి వ్యక్తం చేశారు.బ్రహ్మోత్సవాల వంటి సందర్భాల్లో శ్రీవారి సేవకులు అత్యుత్తమ సేవలను అందిస్తారని ప్రశంసించారు. వారి సేవలను మరింత విస్తృతంగా వినియోగించుకోవాలని, ఇందులో భాగంగానే వారి నుంచి కూడా ఫీడ్ బ్యాక్ తీసుకోవాలని భావిస్తోన్నట్లు ఈఓ తెలిపారు. శ్రీవారి సేవ స్వచ్ఛంద వ్యవస్థలో తీసుకురానున్న సంస్కరణలపై గతంలో టీటీడీ పలు చర్యలు తీసుకున్న విషయం తెలిసిందే. వాటి గురించి ముద్దాడ రవిచంద్ర సూచనప్రాయంగా ప్రస్తావించారు.

# ఏపీలోని ఈ జిల్లాల్లో ఆదివారం వరకూ వర్షాలు

**అమరావతి :**ఎండలు మండిపోతున్న ప్రస్తుత పరిస్థితుల్లో ఏపీకి తీపికబురు అందింది. బంగాళాఖాతం గగన తలంపై ఏర్పడిన ఉపరితల ఆవర్తనం ప్రభావంతో నేడు పలు రాష్ట్రాల్లో వర్షాలు పడ నున్నాయి. ఉత్తరాంధ్ర మొదలుకుని రాయల సీమ వరకూ పలు జిల్లాల్లో చెదురు మదురు నుంచి ఓ మోస్తరుగా వర్షాలు కురుస్తాయని ఏపీ విపత్తు నిర్వహణ సంస్థ వెల్లడించింది. ఆ సమయంలో పిడుగులు పడే ప్రమాదం ఉందని సూచించింది.పశ్చిమ–మధ్య బంగాళాఖాతం మీదుగా ఉత్తరాంధ్ర తీరానికి ఆనుకొని ఏర్పడిన ఉపరితల ద్రోణి కొనసాగుతోంది. ఇది చురుకుగా కదులుతోంది. ఇది మరింత విస్తరి ంచడానికి అనుకూల వాతావరణం నెలకొంది. ఉత్తరాంధ్రతో పాటు ఛత్తీస్ గఢ్, తెలంగాణ ఉత్తర ప్రాంతం మీదుగా ఇది విస్తరిస్తోంది. దీని



ప్రభావంతో నేడు ఉత్తరాంధ్ర జిల్లాల్లో అక్కడక్కడ తేలికపాటి నుంచి చెదురుమదురుగా ఓ మోస్తరు వర్షం కురిసే అవకాశం ఉంది.ద్రోణి, నైరుతి దిశ నుంచి వీచే గాలుల ప్రభావంతో నేటి నుండి వచ్చే మూడు రోజులు ఉరుములు, మెరుపులు, పిడుగులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని విపత్తు నిర్వహణ సంస్థ తెలిపింది. ?కోనసీమ, పశ్చిమ గోదావరి, కృష్ణా, గుంటూరు, బాపట్ల జిల్లాల్లో మరిన్ని వర్షాల కురవడానికి వాతావరణం అనుకూలంగా ఉందని పేర్కొంది. నేడు రాష్ట్ర వ్యాప్తంగా విస్తారంగా వర్షాలు కురుస్తాయని స్పష్టం చేసింది. శని, ఆదివారాల్లో ఉత్తరాంధ్ర, కోస్తా జిల్లాల్లో తేలికపాటి నుండి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉంది.శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు జిల్లాల్లో పలుచోట్ల పిడుగులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని తెలిపింది. పోలవరం, విశాఖ పట్నం, అనకాపల్లి, కాకినాడ, కోనసీమ, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, ఏలూరు, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు జిల్లాల్లో తేలికపాటి వర్షాలు కురుస్తాయి. తీర ప్రాంతాల్లో బలమైన ఈదురుగాలులు వీచే అవకాశాలు లేకపోలేదు. అలాగే రాయలసీమ సంస్థ పేర్కొంది.

# అత్యాచార నిందితుడైన జ్యోతిష్కుడికి.. గొడుగు పట్టిన మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్



**ముంబై:** పలువురు మహిళలపై అత్యాచారం ఆరోపణలు ఎదుర్కొంటున్న జ్యోతిష్కుడైన అశోక్ ఖరత్‌తో ఒక మహిళా అధికారిణికి ఉన్న సంబంధం వెలుగులోకి వచ్చింది. మహారాష్ట్ర మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ రూపాలి చకన్కర్ ఆ జ్యోతిష్కుడికి గొడుగు పట్టిన ఫొటో వైరల్ అయ్యింది. అశోక్ ఖరత్ ట్రస్ట్‌తో ఆ అధికారిణికి సంబంధం ఉన్నట్లు కూడా బయటపడింది. కాగా, జ్యోతిష్కుడు అశోక్ ఖరత్‌తో తన సంబంధం పరిమితమని, ఆయనపై ఆరోపించిన నేరాల గురించి తనకు ఏమీ తెలియదని రూపాలి తెలిపారు. సోషల్ మీడియా కంటెంట్ ఆధారంగా ఎలాంటి నిర్ధారణలకు రావద్దని ఆమె విజ్ఞప్తి చేశారు. చట్టం దాని పనిని అది చేసుకునేందుకు అనుమతించాలని కోరారు. మరోవైపు రూపాలి చకన్కర్ తన పదవికి రాజీనామా చేయాలని ప్రతిపక్ష పార్టీల నేతలు డిమాండ్ చేశారు. అశోక్ ఖరత్, ఆయన ట్రస్ట్‌తో ఆమెకు ఉన్న సంబంధంపై విచారణ జరుపాలన్నారు. కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి యోగేష్ కదమ్ దీనిపై స్పందించారు. 'ఇవి రెండు వేర్వేరు అంశాలు. లైంగిక వేధింపుల కేసు విచారణలో ఉన్నది. దానిని క్షుణ్ణంగా విచారిస్తాం. ట్రస్టీగా ఆమె పాత్రలో ఏదైనా చట్టవిరుద్ధం ఉంటే దానిని కూడా పరిశీలిస్తాం' అని మీడియాతో అన్నారు. కాగా, పదవీ విరమణ పొందిన మర్చంట్ నేవీ అధికారి అశోక్ ఖరత్ ప్రముఖ జ్యోతిష్యుడిగా ప్రసిద్ధి చెందాడు. 35 ఏళ్ల మహిళపై మూడేళ్లకు పైగా పలుమార్లు అత్యాచారం చేశాడన్న ఆరోపణలపై బుధవారం నాసిక్ జిల్లాలో పోలీసులు ఆయనను అరెస్ట్ చేశారు. స్వాధీనం చేసుకున్న పెన్ డ్రైవ్‌లో 58 మహిళలతో సన్నిహితంగా ఉన్న వీడియోలు గుర్తించారు. ఆధ్యాత్మిక ముసుగులో మహిళలను లోబర్చుకుని అత్యాచారానికి పాల్పడ్డారన్న ఆరోపణలపై పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. అయితే గతంలో చాలా మంది రాజకీయ నాయకులు, ప్రముఖులు ఆ జ్యోతిష్యుడిని సందర్శించారు.


తాజాగా అశోక్ ఖరత్‌తో కలిసి రూపాలి చకన్కర్ ఉన్న కొన్ని ఫొటోలు, వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. దీంతో ఈ వివాదం మరింత ముదిరింది.

# ముగిసిన బడ్జెట్ ప్రసంగం.. అసెంబ్లీ సోమవారానికి వాయిదా



**హైదరాబాద్ :** తెలంగాణ అసెంబ్లీ సోమవారానికి వాయిదాపడింది. ఉప ముఖ్య మంత్రి భట్టి విక్రమార్క బడ్జెట్‌ను ప్రవేశపెట్టి, ప్రసంగాన్ని ముగించిన అనంతరం స్పీకర్ సభను వాయిదా వేశారు. ఇవాళ మధ్యాహ్నం 12 గంటలకు ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క అసెంబ్లీలో బడ్జెట్ ప్రవేశపెట్టారు. అయితే బడ్జెట్‌ను ప్రధాన ప్రతిపక్షమైన బీఆర్ఎస్ పార్టీ తీవ్రంగా విమర్శించింది. బడ్జెట్ పూర్తిగా మోసమంటూ ప్రభుత్వంపై మండిపడింది. భట్టి బడ్జెట్ ప్రసంగం చేస్తుండగా బీఆర్ఎస్ సభ్యులు బడ్జెట్‌ను నిరసిస్తూ నినాదాలు మొదలుపెట్టారు. ఈ బడ్జెట్‌తో బడుగు బలహీన వర్గాలకు ఎలాంటి లాభం లేదని విమర్శించారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని మండి పడ్డారు. చివరికి బడ్జెట్‌ను నిరసిస్తూ ప్రతిపక్ష సభ్యులు సభ నుంచి వాకౌట్ చేశారు. అంతకు ముందు బీఆర్ఎస్ సభ్యుల నినాదాలతో సభలో గందరగోళం నెలకొన్నది. కాగా ఉప ముఖ్య మంత్రి భట్టి ఇవాళ రూ.3,24,234 కోట్ల విలువైన బడ్జెట్‌ను అసెంబ్లీలో ప్రవేశపెట్టారు. రెవెన్యూ వ్యయం రూ.2,34,406 కోట్లుగా, మూలధన వ్యయం రూ.47,267 కోట్లుగా, తలసరి ఆదాయం రూ.4,18,931 కోట్లుగా పేర్కొన్నారు. రాష్ట్ర వృద్ధి రేటు 10.2 శాతంగా ప్రకటించారు. అనంతరం వివిధ శాఖలకు కేటాయింపుల వివరాలను వెల్లడించారు. అయితే ఈ బడ్జెట్‌పై ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీతోపాటు పలువురు పెదవి విరుస్తున్నారు.

# పెళ్లి కోసం సుప్రీంకోర్టును ఆశ్రయించిన జంట.. తర్వాత ఏం జరిగిందంటే



**న్యూఢిల్లీ:** ఒక ప్రేమ జంట తమ ఇళ్ల నుంచి పారిపోయారు. పెళ్లి కోసం ఏకంగా సుప్రీంకోర్టును ఆశ్రయించారు. తమను చంపుతామని తన కుటుంబ సభ్యులు బెదిరించినట్లు యువతి ఆరోపించింది. తమకు రక్షణ కల్పించాలని సర్వోన్నత న్యాయస్థానాన్ని ఆ జంట కోరింది. బీహార్‌కు చెందిన 19 ఏళ్ల యువతి, ఉత్తరప్రదేశ్‌కు చెందిన 22 ఏళ్ల యువకుడు ప్రేమించుకున్నారు. వారిద్దరూ కలిసి ఢిల్లీకి పారిపోయారు. పెళ్లి కోసం ఏకంగా సుప్రీంకోర్టును ఆ జంట ఆశ్రయించింది.

కాగా, శుక్రవారం ఉదయం సుప్రీంకోర్టులోని పార్కింగ్ ఏరియాలో న్యాయవాది హర్విందర్ చౌదరిని ఆ జంట కలిసింది. ఆయన వద్ద తమ గోడు వెళ్లబోసుకున్నారు. తన తండ్రి, సోదరుడు తమను ఉరి తీస్తామని బెదిరించినట్లు యువతి ఆరోపించింది. సహాయం కోసం పోలీస్ స్టేషన్‌కు వెళ్లగా తమను అదుపులోకి తీసుకున్నారని ఆ యువతీ, యువకుడు వాపోయారు. కొన్ని జంటలు కోర్టులో పెళ్లి చేసుకోవడాన్ని సోషల్ మీడియా రీల్స్ ద్వారా తెలుసుకుని ఇక్కడకు వచ్చినట్లు ఆయనకు చెప్పారు. దీంతో న్యాయవాది హర్విందర్ చౌదరి ఆ జంట తరుపున సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. యువతి కుటుంబం బెదిరింపుల నేపథ్యంలో ఆ జంటకు మూడు రోజులు రక్షణ కల్పించాలని కోరారు.

మరోవైపు భారత ప్రధాన న్యాయమూర్తి సూర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసనం శుక్రవారం ఈ పిటిషన్‌ను పరిశీలించింది. తక్షణ ఉపశమనం కోసం ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించాలని ఆ జంటకు సూచించింది. 'హైకోర్టు దీనిని తప్పకుండా పరిశీలిస్తుంది. పంజాబ్, హర్యానా హైకోర్టులో నేను ఉన్నప్పుడు ఇలాంటి కేసులు చాలా చూశాను. ఒకవేళ హైకోర్టు దీనిని పరిగణనలోకి తీసుకోకపోతే, అప్పుడు మీరు మా వద్దకు రావచ్చు' అని ప్రధాన న్యాయమూర్తి సూర్యకాంత్ అన్నారు. 'ఢిల్లీ హైకోర్టు దీనిని ఈ రోజే పరిగణనలోకి తీసుకుంటుందని నాకు నమ్మకం ఉంది. మేము న్యాయపరంగా హైకోర్టు రిజిస్ట్రార్‌కు తెలియజేస్తాం' అని ఆ జంటకు భరోసా ఇచ్చారు.

# భారీగా పెరిగిన డీజిల్ ధరలు, తగ్గుతున్న నిల్వలు కొత్త రేట్లు ఇలా




**హైదరాబాద్ :** యుద్ధం ప్రభావం పెట్రో ధరల పైన భారీగా పడుతోంది. ఇప్పటికే వంట గ్యాస్ కొరత కారణంగా హోటల్ రంగం కుదేలైంది. ఇంటికి వినియోగించే వినియోగదారుల్లోనూ ఆందోళన పెరుగుతోంది. ఇప్పటికే వంట గ్యాస్ ధరలను భారీగా పెంచారు. తాజాగా పెట్రోల్, డీజిల్ ధరల పెంపు తప్పటం లేదు. పవర్ పెట్రో పైన రూ 2 వరకు పెంచిన ఆయిల్ కంపెనీలు.. ఇప్పుడు ఇండస్ట్రియల్ డీజిల్ పైన ఏకంగా రూ 22 వరకు పెంచేసారు. దీని ప్రభావం నిత్యావసరాల పైన పడటం ఖాయంగా కనిపి స్తోంది. యుద్ధం మరింత కాలం కొనసాగితే.. కొత్త సమస్యలు వచ్చే అవకాశాలు ఉన్నాయి. పశ్చిమాసియా యుద్ధ ప్రభావం గ్యాస్, పెట్రో ఉత్పత్తుల పైన పడుతోంది. తాజాగా పవర్ పెట్రోల్ ధరను లీటరుకు రూ.2 పెంచినట్లు న్యూజా ప్రకటించింది. సవరించిన ధరలు శుక్రవారం నుంచే అమల్లోకి వచ్చాయి. అయితే సాధారణ పెట్రోల్ ధరలో ఎలాంటి మార్పు చేయలేదు. దేశవ్యాప్తంగా ఇంధన ధరల పెరుగుదలపై ఇప్పటికే ప్రజల్లో ఆందోళన కొనసాగుతున్న సమయంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. భవిష్యత్తులో అంతర్జాతీయ మార్కెట్లలో ముడి చమురు ధరల మార్పుల ను బట్టి మరిన్ని ధరల సవరణలు జరిగే అవకాశముంది. ఇదే సమయంలో ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ (ఐఓసీ) పారిశ్రామిక డీజిల్ ధరను లీటరుకు రూ.87.67 నుంచి రూ.109.59కి పెంచు తున్నట్లు ప్రకటించింది. ఈ నిర్ణయం పారిశ్రామిక రంగం, లాజిస్టిక్స్, రవాణా ఖర్చులపై ప్రభావం చూపుతుందని భావిస్తున్నారు.

నిత్యావసర వస్తువుల ధరల పై ప్రభావం

ఈ నిర్ణయంతో అన్నింటి పైన రవాణా ఛార్జీలు పెరిగే అవకాశం కనిపిస్తోంది. ఫలితంగా నిత్యావసర వస్తువుల ధరలు పెరిగే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. ఇప్పటికే వంట గ్యాస్ ధరలను భారీ పెంచారు. ఇప్పటికీ కమర్షియల్ గ్యాస్ అందుబాటులో లేక పలు ప్రాంతాల్లో హోటళ్లను మూసి వేసారు. కాగా.. పారిశ్రామిక డీజిల్‌ను సాధారణ పెట్రోల్ పంపులలో అమ్మరు. దీనిని ఫ్యాక్టరీలు, పెద్ద జనరేటర్లు, మైనింగ్ కంపెనీలు, నిర్మాణ స్థలాలు, పవర్ ప్లాంట్లు నేరుగా కొనుగోలు చేస్తాయి. ముడి చమురు ధరలలో ఈ పెరుగుదల సామాన్య ప్రజల జేబులపై నేరుగా ప్రభావం చూపుతుంది. సామాన్య ప్రజలు వినియోగించే పెట్రోలు- డీజిల్ ధరల పైన ఇప్పటి దాకా పెంపు

నిర్ణయం జరగలేదు. యుద్ధం మరింత కాలం కొనసాగితే.. వీటి ధరలు పెంచక తప్పని పరిస్థితి ఏర్పడుతుందనే అందోళన వ్యక్తం అవుతోంది.

# ఎస్‌బీఐ ఏటీఎంలో 10000 విత్‌డ్రా.. బ్యాంక్ ఆఫ్ బరోడాకు 3 లక్షల ఫైన్





**సూరత్:** ఎస్‌బీఐ ఏటీఎం నుంచి 10 వేల విత్‌డ్రా చేయాలనుకున్నాడు బ్యాంక్ ఆఫ్ బరోడా కస్టమర్. అతను కార్డు పెట్టి, పిన్ ఎంటర్ చేశాడు. ఆ తర్వాత అతనికి పదివేలు డెబిట్ అయినట్లు మెసేజ్ వచ్చింది. కానీ ఏటీఎం నుంచి క్యాష్ రాలేదు. దీంతో ఆ వ్యక్తి ఖంగారు పడ్డాడు. బ్యాంక్‌కు వెళ్లి ఫిర్యాదు చేశాడు. అతన్ని ఎవరూ పట్టించుకోలేదు. దీంతో వినియోగదారుల ఫోరమ్‌కు వెళ్లాడు. అక్కడ కేసులో వాదనలు జరిగాయి. 9 ఏళ్ల తర్వాత సమస్య పరిష్కారమైంది. బ్యాంక్ ఆఫ్ బరోడాకు జరిమానా వేశారు. ఆ కస్టమర్‌కు 3 లక్షలు చెల్లించాలని కన్స్యూమర్ ఫోరమ్ ఆదేశించింది. వివరాల్లోకి వెళ్తే.

2017 ఫిబ్రవరి 18వ తేదీన సూరత్‌లోని ఓ వ్యక్తి ఎస్‌బీఐ ఏటీఎం 10 వేల విత్‌డ్రా కోసం వెళ్లాడు. అతను పిన్ ఎంటర్ చేసిన తర్వాత డబ్బులు కట్ అయినట్లు మెసేజ్ వచ్చింది. కానీ నగదు రాలేదు. షాక్‌కు గురైన అతను ఫిబ్రవరి 21వ తేదీన దుంబల్ బ్రాంచ్‌కు వెళ్లాడు. మార్చి నుంచి మే 2017 వరకు అతను తన బ్యాంక్‌కు మెయిల్స్ చేశాడు. ఓ దశలో ఆర్బీఐకి వెళ్లాడు. ఏటీఎం సెంటర్‌లోని సీసీటీవీ ఫూటేజ్‌ను పరిశీలించాలని కూడా అతను ఆర్టీఐ రిక్వెస్ట్ పెట్టుకున్నాడు. కానీ అధికారులు పట్టించుకోలేదు. 2017 డిసెంబర్20వ తేదీన అతను వినియోగదారుల ఫోరమ్‌ను ఆశ్రయించాడు.

విచారణ సమయంలో.. ఏటీఎం ఎస్‌బీఐ బ్యాంక్‌కు చెందినదని, ట్రాన్సాక్షన్ సక్సెస్ చూపించిందని, అలాంటప్పుడు ఆ బ్యాంక్‌దే బాధ్యత అని బ్యాంక్ ఆఫ్ బోర్డు వాదించింది. కానీ ఆ వాదనను వినియోగదారుల ఫోరమ్ కొట్టిపారేసింది. ఆ ట్రాన్సాక్షన్‌కు చెందిన ఆధారాలను చూపించాలని కస్టమర్ బ్యాంక్‌ను కోరింది. ఆర్బీఐ రూల్స్ ప్రకారం అయిదు రోజుల్లోనే ఆ డబ్బు కస్టమర్ ఖాతాలో జమా కావాలని కమిషన్ చెప్పింది. తన తుది తీర్పులో ఫోరమ్ ఆదేశాలిస్తూ బ్యాంక్ ఆఫ్ బరోడాకు ఫైన్ వేసింది. కస్టమర్‌కు చెందిన పదివేల అమౌంట్‌పై 9 శాతం వడ్డీతో చెల్లించాలని ఆదేశించింది. దీంతో పాటు రోజుకు రూ.100 జరిమానా కూడా చెల్లించాలని కోరింది. 2026 ఫిబ్రవరి 26 నాటికి ఆ కస్టమర్ తన డబ్బును కోల్పోయి 3288 రోజులు అయ్యింది. దీంతో బ్యాంక్ ఆఫ్ బరోడా అతనికి కనీసం 3 లక్షల 28 వేలు చెల్లించాల్సి ఉంటుంది. మానసికంగా వేధించినందుకు మూడు వేలు, లీగల్ ఖర్చు రెండు వేలు కూడా చెల్లించాలని వినియోగదారుల ఫోరమ్ బ్యాంక్‌ను ఆదేశించింది.

# 'మనిద్దరిది ఒకే మతం.. నాతో ఆ పనిచేస్తేనే న్యాయం చేస్తా'



**ఉత్తరప్రదేశ్:** సామాన్యులకు రక్షణ కల్పించాల్సిన పోలీసులే భక్షకులుగా మారుతున్న ఘటనలు దేశవ్యాప్తంగా కలకలం సృష్టిస్తున్నాయి. ఉత్తరప్రదేశ్‌లోని అలీఘర్‌లో ఓ కానిస్టేబుల్ చేసిన అసభ్యకర పని ఇప్పుడు సభ్యసమాజాన్ని తలదించుకునేలా చేసింది. తనపై జరిగిన అత్యాచారంపై న్యాయం చేయమని కోరిన ఓ బాధితురాలితో సదరు కానిస్టేబులు అసభ్యంగా ప్రవర్తించడమే కాకుండా.. తన కోరిక తీర్చాలంటూ వేధించాడు. అసలేం జరిగిందంటే యూపీలో అలీఘర్‌లోని క్వార్సీ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న నగ్లా పట్వారీ చౌకీలో ఇమ్రాన్ ఖాన్ అనే కానిస్టేబుల్ విధులు నిర్వర్తిస్తున్నాడు. జమాల్‌పూర్‌కు చెందిన ఓ మహిళ తనను పెళ్లి చేసుకుంటానని నమ్మించి జీషన్ అనే వ్యక్తి అత్యాచారం చేశాడని ముఖ్యమంత్రి పోర్టల్‌లో ఫిర్యాదు చేసింది. ఈ క్రమంలో కేసు దర్యాప్తు బాధ్యతలను కానిస్టేబుల్ ఇమ్రాన్ ఖాన్‌కు అప్పగించారు. కేసు దర్యాప్తు పేరుతో ఆ మహిళకు ఫోన్ చేసిన ఇమ్రాన్ ఖాన్.. వాట్సాప్ ద్వారా అసభ్యకరమైన సందేశాలు పంపడం మొదలుపెట్టాడు. "నువ్వు ముస్లింవే, నేను ముస్లింనే.. మనం మనం ఒక్కటే. నీ కేసుకు సంబంధించి చర్యలు తీసుకోవాలంటే నువ్వు నాతో హోటల్‌కు రావాలి. నా గదికి వచ్చి నాతో పడుకోవాలి. అప్పుడే నీకు న్యాయం జరుగుతుంది, లేదంటే నిన్నే జైలుకు పంపుతాను" అంటూ సదరు కానిస్టేబుల్ బాధితురాలిని బెదిరించాడు. అంతే కాకుండా ఈ విషయం ఎవరికైనా చెప్తే చంపేస్తానంటూ బాధితురాలితో ప్రమాణం చేయించి భయపెట్టాడు. ఈద్ పండుగకు బట్టలు కొనిస్తానని.. తన ప్రైవేట్ ఫోటోలు పంపాలని కూడా వేధించాడు. ఆడియో రికార్డింగ్.. చిక్కిన నిందితుడుకానిస్టేబుల్ ఆగడాలను భరించలేకపోయిన బాధితురాలు ధైర్యం చేసి అతడితో జరిగిన ఫోన్ సంభాషణలను రికార్డ్ చేసింది. ఆ రికార్డింగులతో సహా అలీఘర్ ఎస్ఎస్పీని కలిసి ఫిర్యాదు చేయగా.. ప్రాథమిక విచారణలో కానిస్టేబుల్ ఇమ్రాన్ ఖాన్ తప్పు చేసినట్లు తేలడంతో ఎస్ఎస్పీ అతడిని వెంటనే సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. పోలీస్ శాఖ పరువు తీసిన ఆ కానిస్టేబుల్‌పై పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. ప్రస్తుతం నిందితుడిపై విచారణ కొనసాగుతుండగా.. బాధితురాలికి రక్షణ కల్పించి నిందితుడిపై కఠిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

# వీళ్లున్నారే.. ఎస్ఆర్‌హెచ్ బీపీ పెంచుతున్నారు



ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) 19వ సీజన్ దగ్గరికొచ్చింది. ఈ నెల 28న ప్రారంభం కానుంది. తొలి మ్యాచ్ రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు- సన్‌రైజర్స్ హైదరాబాద్ (ఎస్ఆర్‌హెచ్) మధ్య జరుగనుంది. ఈ ఐపీఎల్ ఓపెనర్ కు బెంగళూరు ఎం చిన్నస్వామి స్టేడియం ఆతిథ్యాన్ని ఇవ్వనుంది. ప్రస్తుతం 10 జట్లు తమ సన్నాహకాల్లో నిమగ్నం అయ్యాయి. ప్లేయర్లందరూ తమ జట్లతో కలుస్తున్నారు. ముమ్మరంగా ప్రాక్టీస్ సాగిస్తోన్నారు. ఈ పరిస్థితుల మధ్య కీలక ఆటగాళ్ల గాయాలు బీపీ పెంచుతున్నాయి. ఐపీఎల్ ప్రారంభానికి ముందు ఆస్ట్రేలియా స్టార్ పేస్ బౌలర్లు మిచెల్ స్టార్క్, పాట్ కమిన్స్, జోష్ హేజిల్‌వుడ్ టోర్నమెంట్ కు దూరం అయ్యారు. ఆరంభ మ్యాచ్ లకు అందుబాటులో ఉండట్లేదు. ఇది దాదాపుగా అన్ని జట్లకూ పెద్ద సమస్య. ప్రత్యేకించి సన్ రైజర్స్ హైదరాబాద్ కు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. కీలక ప్లేయర్లు దూరం కావడం వల్ల ఆ జట్టు అంచనాలను తలకిందులు చేస్తోంది. తమ ప్లాన్ ను మార్చుకోవాల్సి వస్తోంది. ఆస్ట్రేలియాకు చెందిన సన్‌రైజర్స్ హైదరాబాద్ రెగ్యులర్ కెప్టెన్ పాట్ కమిన్స్ వెన్నునొప్పి గాయంతో బాధపడుతున్నాడు. ఆసీస్ కే చెందిన ఆర్సీబీ బౌలింగ్ పిల్లర్ జోష్ హేజిల్‌వుడ్ దీ అదే దారి. అతను హామ్‌స్ట్రింగ్, అకిలెస్ టెండినిటిస్ (మడమ నరం వాపు) నుంచి కోలుకుంటున్నాడు. ఢిల్లీ క్యాపిటల్స్ కూ ఈ బెడద తప్పట్లేదు. తొలి మ్యాచ్‌లలో మిచెల్ స్టార్క్ ఆడట్లేదు. ఇటీవలి కాలంలో విపరీతంగా టెస్ట్ క్రికెట్ ఆడాడు. దీంతో కొంత విశ్రాంతి తీసుకుంటోన్నాడు. ఈ ముగ్గురు పేస్ బౌలర్లు ప్రారంభ మ్యాచ్ లకు దూరం అయ్యారు కూడా. అదే సమయంలో ఆస్ట్రేలియా ఆల్‌రౌండర్ జాక్ ఎడ్వర్డ్స్ కూడా ఈ ఐపీఎల్ సీజన్‌కు దూరం అయ్యాడు. కాలి గాయం కారణంగా ఆడట్లేదు. సన్‌రైజర్స్ హైదరాబాద్ కు ప్రాతినిథ్యాన్ని వహిస్తోన్న ఎడ్వర్డ్స్ కు ఇది తొలి ఐపీఎల్ సీజన్. రూ. 3 కోట్లకు బిడ్డింగ్ వార్‌లో దక్కించుకుంది కావ్యా మారన్. చెన్నై సూపర్ కింగ్స్‌తో పోటీ పడి అతన్ని సొంతం చేసుకుంది. 31 ఏళ్ల ఎడ్వర్డ్స్ జనవరిలో పాకిస్తాన్‌తో జరిగిన ఆస్ట్రేలియా పర్యటనలో అంతర్జాతీయ అరంగేట్రం చేశాడు. బిగ్ బాష్ లీగ్‌లో సిడ్నీ సిక్సర్స్ తరఫున 13 మ్యాచ్‌లలో 19 వికెట్లు, 133 పరుగులతో ఆకట్టుకునే ప్రదర్శన కనబరిచాడు. మేజర్ లీగ్ క్రికెట్‌లో వాషింగ్టన్ ఫ్రీడమ్ తరఫున 12 మ్యాచ్‌లలో 14 వికెట్లు, 152 పరుగులు చేసి తన సత్తా చాటాడు. ఎడ్వర్డ్స్ గాయంతో సన్ రైజర్స్ విదేశీ ఆటగాళ్ల కోటా మరింత బలహీనపడింది. కెప్టెన్ ప్యాట్ కమిన్స్ సీజన్ తొలి మ్యాచ్‌లకు దూరం కానుండగా, ఫాస్ట్ బౌలర్ ఇషాన్ మలింగ ఫిట్‌నెస్‌పైనా సందేహాలున్నాయి. చెన్నై సూపర్ కింగ్స్ కూ ఇదే పరిస్థితి తప్పట్లేదు. ఫాస్ట్ బౌలర్ నాథన్ ఎల్లిస్ హామ్‌స్ట్రింగ్ గాయం కారణంగా ఈ సీజన్ మొత్తం దూరం కానున్నాడు. టీ20 ప్రపంచ కప్ ముందు ఎల్లిస్ ఎదుర్కొన్న పాత హామ్‌స్ట్రింగ్ గాయం తిరిగి తిరగబెట్టడమే దీనికి కారణం. ఇటీవలే హోబర్ట్‌లో జరిగిన వన్డే కప్ ఫైనల్ సందర్భంగా
ఈ గాయం మళ్ళీ తీవ్రమైంది. ఇప్పుడు అతని రీప్లేస్‌మెంట్ కోసం చూస్తోంది సీఎస్కే. ఎల్లిస్ దూరం
కావడంతో డెత్ ఓవర్ల స్పెషలిస్ట్ బౌలర్ లేని లోటు ఏర్పడింది.

## పడింది దెబ్బ: మోత మోగిన పెట్రోల్ ధరలు లీటర్ కు ఎంత పెరిగిందంటే



అంతర్జాతీయ మార్కెట్ లో ముడిచమురు ధరలు తగ్గట్లేదు. మరింత పైపైకి ఎగబాకుతున్నాయి. దీని ప్రభావం చమురు కంపెనీల లాభాలపై పడుతోంది. గల్ఫ్ రీజియన్ లో యుద్ధం మొదలైనప్పటి నుండి భారతీయ రిఫైనరీలకు ముడిచమురు కొనుగోలు వ్యయం 95 శాతానికి పెరిగింది. ఇదివరకు బ్యారెల్ ధర 120.56 డాలర్లకు చేరుకోవడంతో ఇండియన్ ఆయిల్, హెచ్‌పీసీఎల్, బీపీసీఎల్ లాభాలు భారీగా తగ్గాయి. గత కొన్ని నెలలుగా లాభాలు ఆర్జించిన ఈ కంపెనీలు ఇప్పుడు తమ మార్జిన్లను కోల్పోతున్నాయి. ఈ పరిణామాలు దేశీయంగా పెట్రోల్, డీజిల్ రిటైల్ విక్రయ ధరలపై ప్రభావం చూపుతున్నాయి. చమురు మార్కెటింగ్ కంపెనీలు ప్రీమియం పెట్రోల్ ధరలను పెంచాయి. లీటర్ ఒక్కింటికి రెండు రూపాయల వరకు పెరిగింది. గల్ఫ్ ప్రాంతంలో కొనసాగుతున్న భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు ప్రపంచ ఇంధన మార్కెట్‌పై చూపిన ప్రభావమే ఈ పెరుగుదలకు ప్రధాన కారణం. సవరించిన ధరలు నేటి నుండి అమల్లోకి వచ్చాయి. ఇంధన డీలర్లు తెలిపిన వివరాల ప్రకారం- హిందుస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ పవర్, ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్ ఎక్స్ పీ 95 వంటి బ్రాండెడ్ ప్రీమియం పెట్రోల్ ధర లీటరుకు రూ. 2.09 పైసల మేర పెరిగింది. ఇప్పటివరకు లీటరుకు రూ. 111.68 పైసలు ఉన్న ప్రీమియం పెట్రోల్‌చేరింది.

## అజిత్ అగార్కర్ పదవీ కాలం పొడిగింపుపై నెట్టింట ఊహాగానాలు.. క్లారిటీ ఇచ్చిన బీసీసీఐ

భారత జట్టు చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్ తన పదవీకాలాన్ని 2027 వన్డే వరల్డ్ కప్ వరకు పొడిగించాలని కోరాడనే వార్తలను బీసీసీఐ ఖండించింది. అగార్కర్‌కు ఎక్స్‌టెన్షన్ అడగాల్సిన అవసరం లేదని బోర్డు స్పష్టం చేసింది. అతని కాంట్రాక్ట్ సెప్టెంబర్‌లో ముగియనుండగా, ఆ తర్వాత కొనసాగాలా వద్దా అనేది బీసీసీఐ సెక్రటరీతో కలిసి నిర్ణయిస్తారు. ఇప్పటికే 2027 వరల్డ్ కప్ కోసం 20 మంది ప్రాబబుల్స్‌ను ఎంపిక చేశారు. ఐపీఎల్ 2026లో వీరి ప్రదర్శనను సెలెక్టర్లు గమనించనున్నారు.

టీమిండియా చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్ తన పదవీకాలాన్ని పొడిగించాలని రిక్వెస్ట్ చేశాడనే వార్తలపై బీసీసీఐ క్లారిటీ ఇచ్చింది. ఈ వార్తల్లో ఎలాంటి నిజం లేదని బీసీసీఐ వర్గాలు ఖండించాయి. నేషనల్ మీడియా కథనం మేరకు.. పదవీ కాలం అయిపోతే బీసీసీఐనే ఓ నిర్ణయం తీసుకుంటుందని ఓ అధికారి వెల్లడించాడు.

బీసీసీఐలోని ఓ సీనియర్ అధికారి మాట్లాడుతూ "అజిత్‌కు ఎక్స్‌టెన్షన్ కోసం ప్రత్యేకంగా అడగాల్సిన అవసరం లేదు. సెలెక్టర్ల కాంట్రాక్ట్ ఈ ఏడాది సెప్టెంబర్ వరకు ఉంది. ఆ తర్వాత కొనసాగాలా వద్దా అనేది బీసీసీఐ సెక్రటరీతో కలిసి నిర్ణయిస్తారు" అని తెలిపారు. అజిత్ అగార్కర్ 2023లో సెలక్షన్ కమిటీ ఛైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన తర్వాత భారత్ మంచి విజయాలు



సాధించింది. ఐసీసీ టీ20 వరల్డ్‌కప్ 2024, ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ 2025, ఐసీసీ టీ20 వరల్డ్‌కప్ 2026 టైటిల్స్ గెలిచింది. అజిత్ అగార్కర్, గౌతమ్ గంభీర్ నేతృత్వంలో ఎంతోమంది సీనియర్ ఆటగాళ్ల రిటైర్మెంట్ ప్రకటించడం అప్పట్లో పెద్ద వివాదాస్పదంగా మారింది. అశ్విన్ మొదలు రోహిత్, విరాట్ కోహ్లి టెస్టు క్రికెట్‌కు రిటైర్మెంట్ ప్రకటించగా.. మొహమ్మద్ షమీకి అవకాశాలు దూరమయ్యాయి. దాంతో సోషల్ మీడియా వేదికగా గంభీర్, అగార్కర్‌పై తీవ్ర స్థాయిలో నెగిటివిటీ వచ్చింది. అయితే, ఎన్ని విమర్శలు వచ్చినా అగార్కర్ తనదైన శైలిలోనే ముందుకెళ్లాడు. ప్రస్తుతం దక్షిణాఫ్రికా, జింబాబ్వే, నమీబియా సంయుక్త ఆతిథ్యం ఇవ్వనున్న 2027 వన్డే వరల్డ్ కప్ కోసం సుమారు 20 మంది ఆటగాళ్ల జాబితాను సెలెక్టర్లు సిద్ధం చేశారు. మార్చి 28 నుంచి ప్రారంభమయ్యే ఐపీఎల్ 2026లో వీరి ప్రదర్శనపై ప్రత్యేక దృష్టి పెట్టనున్నారు. అగార్కర్ నేతృత్వంలోని సెలక్షన్ కమిటీలో ఎస్ఎస్ దాస్, ఆర్పీ సింగ్, ఉన్నారు.

## కేకేఆర్ ఫ్యాన్స్‌కు అదిరిపోయే న్యూస్.. డేంజరస్ బౌలర్ వచ్చేస్తున్నాడు



కోల్‌కతా నైట్ రైడర్స్‌కు ఐపీఎల్ 2026 ముందు భారీ ఊరట లభించింది. శ్రీలంక ఫాస్ట్ బౌలర్ మతీష పతిరణ గాయం నుంచి కోలుకుని టోర్నీకి ఫిట్‌గా ఉన్నాడంటూ శ్రీలంక క్రికెట్ ప్రకటించింది. టీ20 వరల్డ్ కప్‌లో గాయం కారణంగా మధ్యలోనే తప్పుకున్న పతిరణ, రిహాబిలిటేషన్ పూర్తి చేసి ఇప్పుడు ఐపీఎల్‌కు సిద్ధమయ్యాడు. హర్షిత్ రాణా గాయంతో జట్టుకు ఎదురైన షాక్ తర్వాత ఇది కీలక బూస్ట్‌గా మారింది. కేకేఆర్ రూ. 18 కోట్లకు కొనుగోలు చేసిన ఈ స్టార్ బౌలర్ అందుబాటులో ఉండటం జట్టుకు బలాన్నిస్తుంది. ఐపీఎల్ 2026 ప్రారంభానికి ముందు కోల్‌కతా నైట్ రైడర్స్ ఫ్యాన్స్‌కి శుభవార్త అని చెప్పొచ్చు. టీ20 వరల్డ్‌కప్‌లో గాయపడిన శ్రీలంక స్టార్ పేసర్ మతీషా పతిరణ గాయం నుంచి పూర్తిగా కోలుకుని ఐపీఎల్ ఆడేందుకు ఫిట్‌గా ఉన్నాడు. మార్చి 28న ప్రారంభమయ్యే ఐపీఎల్ 2026కు ముందు ఈ వార్త కేకేఆర్ క్యాంప్‌లో ఆనందాన్ని నింపింది.

టీ20 వరల్డ్ కప్ సందర్భంగా ఆస్ట్రేలియాతో జరిగిన మ్యాచ్‌లో పతిరణ కాల్ఫ్ స్ట్రెయిన్‌కు గురై టోర్నమెంట్ మిగతా మ్యాచ్‌లకు దూరమయ్యాడు. అప్పటికే వనిందు హసరంగ గాయంతో తప్పుకోవడంతో శ్రీలంక జట్టు తీవ్రంగా దెబ్బతింది. సూపర్ 8 దశలో అన్ని మ్యాచ్‌లు కోల్పోయింది. 2022లో ఐపీఎల్‌లో అడుగుపెట్టిన పతిరణ.. అతి కొద్ది కాలంలోనే చెన్నై సూపర్ కింగ్స్‌కి కీలక బౌలర్‌గా మారాడు. 2025 వరకు చెన్నైలోనే కొనసాగిన పతిరణను ఐపీఎల్ మెగా వేలంలో కేకేఆర్ దక్కించుకుంది.

శ్రీలంక క్రికెట్ సెక్రటరీ బండుల దిస్సనాయకే మాట్లా డుతూ "పతిరణ పూర్తిగా కోలుకు న్నాడు. ఐపీఎల్‌లో ఆడేందుకు మేము ఎన్‌ఓసీ ఇచ్చాం. ప్రస్తుతం అతను ఫిట్‌గా ఉన్నాడు. అయితే అతని మ్యాచ్ ఫిట్‌నెస్‌ను ఫ్రాంచైజీ అంచనా వేస్తుంది" అని తెలిపారు. టీ20ల్లో యార్కర్లు, యాక్షన్‌తో వికెట్లు రాబట్టే పతిరణను కేకేఆర్ గత వేలంలో రూ. 18 కోట్లకు సొంతం చేసుకుంది. ముస్తాఫిజుర్ దూరమైన నేపథ్యంలో పతిరణ అందు బాటులో ఉండటం జట్టు బౌలింగ్ విభాగానికి భారీ బలంగా మారింది.

ఇటీవల హర్షిత్ రాణా గాయం కారణంగా కేకేఆర్‌కు పెద్ద షాక్ తగిలింది.

## రూ.16 వేల కోట్ల ఆఫర్‌ను రిజెక్ట్ చేసిన రాజస్థాన్ రాయల్స్.. షాక్‌లో ఐపీఎల్ ఫ్రాంచైజీలు



ఐపీఎల్ 2026కి ముందు ఫ్రాంచైజీ విలువల్లో భారీ మార్పులకు దారితీసే నిర్ణయం తీసుకుంది రాజస్థాన్ రాయల్స్. సుమారు రూ. 16,000 కోట్ల భారీ ఆఫర్‌ను తిరస్కరించడం ద్వారా మార్కెట్ అంచనాలను పూర్తిగా మార్చింది. అమెరికా, కెనడాకు చెందిన ఓ పెద్ద కంపెనీ ఇచ్చిన ఈ ఆఫర్‌ను రాజస్థాన్ రాయల్స్ రిజెక్ట్ చేయడం ఆసక్తికరంగా మారింది. ఈ పరిణామం రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (ఆర్సీబీ) విలువను కూడా పెంచే అవకాశాన్ని తెచ్చింది. ఐపీఎల్ 2026 సీజన్‌కు ముందు రాజస్థాన్ రాయల్స్ భారీ డీల్‌ను రిజెక్ట్ చేయడం ఇప్పుడు సంచలనంగా మారింది. యాజమాన్య కారణాలతో ఆర్సీబీ, రాజస్థాన్ రాయల్స్ ఫ్రాంఛైజీలను అమ్మేయనున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో రాజస్థాన్ రాయల్స్ తాజాగా కొలంబియా పసిఫిక్ క్యాపిటల్ పార్ట్‌నర్స్ ఆఫర్ చేసిన రూ. 16 వేల కోట్ల విలువైన భారీ డీల్‌ను తిరస్కరించిందనే వార్తలు వస్తున్నాయి. అమెరికా, కెనడాలో బిజినెస్‌లు చేసే ఈ సంస్థ రెండు వారాల్లో ఈ డీల్‌ను పూర్తి చేస్తామని హామీ ఇచ్చింది. అయినప్పటికీ రాజస్థాన్ రాయల్స్ యాజమాన్యం ఈ ఆఫర్‌ను తిరస్కరించడం పెద్ద చర్చనీయాంశంగా మారింది. ప్రస్తుతం రాజస్థాన్ రాయల్స్ ఫ్రాంఛైజీలో మెజార్టీ వాటా మనోజ్ బడాలే గ్రూప్‌కి చెందిన ఎమర్జింగ్ మీడియా వెంచర్స్ చేతిలో ఉంది. అలాగే రెడ్ బర్డ్ క్యాపిటల్ వంటి ఇన్వెస్టర్లు కూడా ఇందులో పార్ట్‌నర్స్. రూ. 16 వేల కోట్ల కంటే ఎక్కువ మొత్తం కోసం ఎదురుచూస్తున్నట్లు అర్థమవుతోంది. అయితే, ఈ నిర్ణయం ఐపీఎల్ మార్కెట్‌పై ప్రభావం చూపింది. ముఖ్యంగా రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (ఆర్సీబీ) అమ్మకంపై కూడా దీని ప్రభావం స్పష్టంగా కనిపిస్తోంది. మార్కెట్ అంచనాల ప్రకారం ఆర్సీబీ ఇప్పుడు నిలవడమే.

## పెళ్లయిన తర్వాత రోజే ప్రాక్టీస్ మొదలుపెట్టిన సచిన్ కుమారుడు.. మాంచి జోష్‌లో ఉన్నావుగా అంటూ పంత్ కామెంట్స్



ఐపీఎల్ 2026 ముందు అర్జున్ టెండూల్కర్ డెడికేషన్ అందరినీ ఆకట్టుకుంటోంది. పెళ్లి అయిన మరుసటి రోజే ప్రాక్టీస్‌కి వచ్చిన అర్జున్‌ను చూసి లక్నో సూపర్ జెయింట్స్ కెప్టెన్ రిషబ్ పంత్ ఆశ్చర్యపోయాడు. "పెళ్లయిన మరుసటి రోజేనా?" అంటూ పంత్ ప్రశంసించాడు. అర్జున్ తన బ్యాట్ వెయిట్, ఆట శైలి గురించి కూడా వివరించాడు. సచిన్ టెండూల్కర్ కుమారుడిగా కాకుండా, తనకంటూ ప్రత్యేక గుర్తింపు సాధించేందుకు కష్టపడుతున్నాడని స్పష్టమైంది. ఈ సీజన్‌లో అర్జున్ లక్నో తరఫున ఆడనున్నాడు.

ఐపీఎల్ 2026 సీజన్‌కు ముందు యంగ్ ఆల్‌రౌండర్ అర్జున్ టెండూల్కర్ డెడికేషన్ సోషల్ మీడియాలో హాట్ టాపిక్ అయింది. లక్నో సూపర్ జెయింట్స్ తరఫున ఈ సీజన్‌లో బరిలోకి దిగనున్న అర్జున్, పెళ్లయిన వెంటనే తన ప్రాక్టీస్ మొదలుపెట్టాడు. అది చూసిన కెప్టెన్ రిషభ్ ఫంత్ సచిన్ కుమారుడిని ప్రశంసలతో ముంచెత్తాడు.

ఐపీఎల్ మెగా వేలంలో ముంబై ఇండియన్స్ నుంచి రూ. 30 లక్షలకు లక్నోకి ట్రేడ్ అయిన అర్జున్, పెళ్లి అయిన వెంటనే మళ్లీ ప్రాక్టీస్‌కి వచ్చేయడం అందరినీ ఆశ్చర్యపరిచింది. సానియా చందోక్‌తో వివాహం జరిగిన మరుసటి రోజే ట్రైనింగ్‌లో పాల్గొన్నాడని వీడియోలో పంత్ చెప్పాడు. "పెళ్లయిన మరుసటి రోజేనా?.. నువ్వు మంచి జోష్‌లో ఉన్నావ్ భాయ్!" అంటూ పంత్ అర్జున్‌ను ప్రశంసించాడు. అంతేకాదు, "ఏదైనా అవసరం ఉంటే చెప్పు.. నేను ఎప్పుడూ నీకు అందుబాటులో ఉంటా" అంటూ సపోర్ట్ ఇచ్చాడు.

ఈ సందర్భంగా ఇద్దరి మధ్య సరదా సంభాషణ కూడా జరిగింది. బ్యాట్ వెయిట్ గురించి అడిగిన పంత్‌కు అర్జున్ "నా బ్యాట్ 1220 గ్రాములు.. 1200 కంటే తక్కువ వాడను. మా నాన్న సచిన్ టెండూల్కర్ అయితే 1310-1315 గ్రాముల బ్యాట్ వాడేవారు" అని చెప్పాడు. హెవీ బ్యాట్ ప్రయోజనం ఏంటని అడిగితే, "టచ్ చేస్తే చాలు.. బంతి దూరం వెళ్తుంది" అని సింపుల్‌గా సమాధానం ఇచ్చాడు. లెఫ్ట్ హ్యాండ్ ఆల్‌రౌండర్ అయిన అర్జున్ ఇప్పటివరకు ఐపీఎల్‌లో ముంబై ఇండియన్స్ తరఫున ఐదు మ్యాచ్‌లు ఆడాడు.

ఇక పంత్ విషయానికి వస్తే, తాను తీసుకున్న రూ. 27 కోట్ల భారీ ధరకు ఐపీఎల్ 2026లో అయినా మంచి ప్రదర్శన ఇవ్వాలనే లక్ష్యంతో ఉన్నాడు. గత సీజన్‌లో లక్నో ప్లేఆఫ్స్‌కి చేరకపోవడంతో ఈసారి మరింత దూకుడుగా ఆడాలని చూస్తున్నాడు. ఏప్రిల్ 1న లక్నో సూపర్ జెయింట్స్ జట్టు ఢిల్లీ క్యాపిటల్స్‌తో హోం గ్రౌండ్‌లో తమ మొదటి మ్యాచ్ ఆడనుంది. ఈ సీజన్‌లో అర్జున్ టెండూల్కర్ ఎలా రాణిస్తాడు అనేది ఇప్పుడు అభిమానుల్లో ఆసక్తికరంగా మారింది.

## క్రికెట్, క్రైమ్, పాతబస్తీ.. ఇంట్రెస్టింగ్‌గా సుధీర్ బాబు 'గల్లీ' ఫస్ట్ లుక్




టాలెంటెడ్ హీరో సుధీర్ బాబు డిజిటల్ ఎంట్రీ ఇస్తూ నటిస్తున్న సరికొత్త వెబ్ సిరీస్ 'గల్లీ' అమెజాన్ ప్రైమ్ వీడియో వేదికగా రాబోతున్న ఈ సిరీస్‌ను ప్రవీణ్ సత్తారు దర్శకత్వం వహిస్తుండగా 'బాహుబలి' వంటి భారీ చిత్రాలను నిర్మించిన ఆర్కా మీడియా వర్క్స్ నిర్మిస్తోంది.
హైదరాబాద్‌లోని పాతబస్తీ గల్లీల నేపథ్యంలో ఒక 'మోడరన్-డే వెస్ట్రన్' డ్రామాగా ఈ కథను రూపొందించారు. ఒక హై-స్టేక్స్ గల్లీ క్రికెట్ మ్యాచ్ జరగడానికి ముందు రోజు రాత్రి చోటుచేసుకునే ఉత్కంఠభరిత పరిణామాలు, నేరస్థులు, పోలీసులు మరియు ఆటగాళ్ల మధ్య సాగే దోబూచులాట ఈ సిరీస్‌కు ప్రధాన ఆకర్షణ. ఇందులో సుధీర్ బాబు మునుపెన్నడూ చూడని విధంగా చాలా రఫ్ అండ్ మాస్ లుక్‌లో కనిపించబోతున్నారు. ఆయనతో పాటు సీనియర్ నటుడు జె.డి. చక్రవర్తి, హన్సిక మోట్వానీ, శ్రద్ధా శ్రీనాథ్, ఆదర్శ్ బాలకృష్ణ వంటి భారీ తారాగణం ఈ సిరీస్‌లో కీలక పాత్రల్లో నటిస్తున్నారు. క్రికెట్ వెనుక ఉన్న గ్యాంగ్‌స్టర్ డ్రామాను ప్రవీణ్ సత్తారు తనదైన శైలిలో ఆవిష్కరిస్తున్నారు. ఈ క్రేజీ ప్రాజెక్ట్ త్వరలోనే స్ట్రీమింగ్ కాబోతుంది.

# 'ధురంధర్2' ప్రేక్షకుల్లో సృష్టించిన విద్వేషపూరిత చీలిక




చరిత్రను పుస్తకాల ద్వారా మార్చడం కంటే, వెండితెరపై భావోద్వేగాల ద్వారా ప్రజల మనసుల్లో తిరగరాయడం చాలా సులభం. 'ధురంధర్: ది రివెంజ్' చిత్రంలో గూఢచారి ఒక అత్యంత ప్రమాదకరమైన 'రిసిన్' విషాన్ని శత్రువుపై ప్రయోగిస్తాడు. సరిగ్గా అదే విధంగా, దర్శకుడు ఆదిత్య ధర్ ఈ సినిమా ద్వారా ప్రేక్షకుల ఆలోచనా వ్యవస్థపై ఒక సైకలాజికల్ టూల్‌ను ప్రయోగించాడు. థియేటర్ నుంచి బయటకు వచ్చే ప్రేక్షకుడికి తాను చూసింది కేవలం సినిమా అనిపించదు, అదే పరమ సత్యం అనే భ్రమలో చిక్కుకుపోతాడు.
ప్రజల జీవితం అతలాకుతలమైందేభారత ఆర్థిక చరిత్రలో వివాదాస్పదమైన 'నోట్ల రద్దు' వంటి నిర్ణయాలను ఈ చిత్రం ఒక వీరోచిత విజయంగా అభివర్ణించింది. సామాన్యులు అనుభవించిన అంతులేని ఇబ్బందులను, ఏటీఎంల దగ్గర క్యూల్లో నిలబడి మృతిచెందిన వందలమందిని మరుగున పడేసి, దాని వెనుక పాకిస్థాన్ ఉగ్రవాదుల కుట్రలను అడ్డుకోవడమే అసలు రహస్యమని దర్శకుడు చెప్పారు. ఆయనకెవరు చెప్పారో? పాలకుల ఆర్థిక వైఫల్యాలను 'దేశభక్తి' ముసుగులో విజయాలుగా మార్చే ఈ సినిమాటిక్ క్రియేటివిటీ, ప్రేక్షకుల తార్కిక ఆలోచనా శక్తిని మొద్దుబారుస్తుంది. 140 కోట్ల మంది ప్రజల జీవితాలను అతలాకుతలం చేయాల్సిన అవసరం ఏముందనే కనీస లాజిక్, సినిమాటిక్ వెల్లువలో కొట్టుకుపోతుంది. పంజాబ్ యువతను పట్టిపీడిస్తున్న మాదకద్రవ్యాల సమస్యను కేవలం సరిహద్దు అవతలి కుట్రగా పరిమితం చేయడం క్షేత్రస్థాయి వాస్తవాలను పక్కదారి పట్టించడమే. వ్యవసాయ రంగం కుంటుపడటం, ఉపాధి అవకాశాలు లేకపోవడం వంటి లోతైన అంతర్గత కారణాలను విస్మరించి, బాధ్యతను పూర్తిగా పొరుగు దేశం మీదకు నెట్టేయడం ద్వారా చాలా తేలికగా సమస్యను దృష్టిని మళ్లించారు. అలాగే, దేశంలోని ప్రతిపక్షాలను, వామపక్షాలను, స్వచ్ఛంద సంస్థలను శత్రు దేశపు ఏజెంట్లుగా చిత్రించడం ద్వారా ప్రజాస్వామ్యంలోని విభిన్న భావజాలాల పట్ల సామాన్యుడిలో విషపూరితమైన అనుమానాలను రేకెత్తించే ప్రయత్నం జరిగింది. భావోద్వేగపు వెల్లువలో కొట్టుకుపోతాయా చేసింది కాదు.

# మరోసారి మణిరత్నం-రెహమాన్ కాంబో.. విజయ్ సేతుపతి, సాయి పల్లవిలతో కొత్త ప్రాజెక్ట్




దిగ్గజ దర్శకుడు మణిరత్నం తన ఆస్థాన సంగీత దర్శకుడు, ఆస్కార్ విజేత ఏఆర్ రెహమాన్‌తో మరోసారి చేతులు కలుపబోతున్నాడు. 1992లో 'రోజా' సినిమాతో మొదలైన వీరిద్దరి అద్భుత ప్రయాణం, ఇప్పుడు 19వ సారి ఈ కొత్త సినిమాతో కొనసాగబోతోంది. ఈ క్రేజీ ప్రాజెక్ట్‌లో 'మక్కల్ సెల్వన్' విజయ్ సేతుపతి హీరోగా నటించబోతుండగా.. 'నేచురల్ స్టార్' సాయి పల్లవి మణిరత్నం సినిమాలో హీరోయిన్‌గా నటించబోతుంది. గత కొద్ది రోజులుగా ఈ సినిమాకు యువ సంగీత దర్శకుడు సాయి అభ్యంకర్ పనిచేస్తారనే ప్రచారం జరిగినప్పటికీ, వాటన్నింటికీ చెక్ పెడుతూ మద్రాస్ టాకీస్ సంస్థ రెహమాన్ పేరును అధికారికంగా ప్రకటించింది. ఒక ఫీల్ గుడ్ రొమాంటిక్ ఎంటర్టైనర్‌గా తెరకెక్కనున్న ఈ చిత్రం కోసం రెహమాన్ ఇప్పటికే ఒక పాటను కూడా సిద్ధం చేసినట్లు సమాచారం. మద్రాస్ టాకీస్ మరియు లైకా ప్రొడక్షన్స్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ సినిమా రెగ్యులర్ షూటింగ్ ఈ ఏడాది జూలై నాటికి ప్రారంభం కానుంది.

## 11 ఏళ్ల తర్వాత వెండితెరపైకి 'ప్రేమదేశం' హీరో.. ఆకట్టుకుంటున్న 'హ్యాపీ రాజ్' ట్రైలర్




90వ దశకంలో తన స్టైల్ మరియు నవ్వుతో కుర్రకారును ఉర్రూతలూగించిన లవర్ బాయ్ అబ్బాస్ మళ్లీ కెమెరా ముందుకు వచ్చాడు. సుమారు 11 ఏళ్ల సుదీర్ఘ విరామం తర్వాత ఆయన వెండితెరపై కనిపించబోతున్నారు. జీవీ ప్రకాష్ కుమార్ హీరోగా నటిస్తున్న 'హ్యాపీ రాజ్' చిత్రంతో ఆయన తన సెకండ్ ఇన్నింగ్స్‌ను ప్రారంభిస్తున్నారు. తాజాగా విడుదలైన ఈ చిత్ర తెలుగు ట్రైలర్ ఇప్పుడు సోషల్ మీడియాలో విశేషంగా ఆకట్టుకుంటోంది. ఈ సినిమాలో అబ్బాస్ పాత్ర చాలా కీలకంగా ఉండబోతోంది. హీరోయిన్‌గా తెలుగు నటి శ్రీ గౌరీ ప్రియ నటిస్తుండగా.. ఆమె తండ్రిగా, అమెరికాలో నివసించే 'రాజీవ్' అనే ఎన్నారై పాత్రలో అబ్బాస్ కనిపించబోతున్నాడు. ట్రైలర్‌లో ఆయన లుక్ చూస్తుంటే, ఒకప్పటి 'మిన్నలే' (తెలుగులో 'చెలి') సినిమాలోని అబ్బాస్‌ను గుర్తుకు తెచ్చేలా విశేషం.


# 'ధురంధర్ 2' ప్రశంసల వెనుక ఒత్తిడి రాజకీయాలు.. టాలీవుడ్ నటులపై ప్రకాష్ రాజ్ సంచలన వ్యాఖ్యలు



రణ్‌వీర్ సింగ్ కథానాయకుడిగా, ఆదిత్య ధార్ దర్శకత్వంలో వచ్చిన 'ధురంధర్ 2' చిత్రం బాక్సాఫీస్ వద్ద కలెక్షన్ల వర్షం కురిపిస్తున్న విషయం తెలిసిందే. మొదటి భాగం సృష్టించిన ఇంపాక్ట్‌తో, సీక్వెల్ కోసం ప్రేక్షకులు థియేటర్ల వద్ద బారులు తీరుతున్నారు. కేవలం ఓపెనింగ్ డే రోజే ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా భారీ వసూళ్లను రాబట్టి, ట్రేడ్ వర్గాలను సైతం ఆశ్చర్యపరిచింది. అయితే ఈ సినిమాకు ఒకవైపు భారీ రెస్పాన్స్ వస్తుంటే, మరోవైపు ఇది రాజకీయ ప్రచార చిత్రం అనే విమర్శలు కూడా బలంగా వినిపిస్తున్నాయి. ఈ క్రమంలోనే టాలీవుడ్ టాప్ హీరోలు అల్లు అర్జున్, మహేష్ బాబు, జూనియర్ ఎన్టీఆర్, మరియు విజయ్ దేవరకొండ ఈ చిత్రాన్ని ప్రశంసిస్తూ ఎక్స్ వేదికగా పోస్ట్‌లు పెట్టడం ప్రాధాన్యత సంతరించుకుంది. అయితే ఈ సినిమాపై వస్తున్న ప్రశంసలు వెనుక రాజకీయ ఒత్తిళ్లు ఉన్నాయని విమర్శలు వస్తున్నాయి. అయితే ఇదే విషయంపై ప్రముఖ నటుడు ప్రకాశ్ రాజ్ ఎక్స్ వేదికగా స్పందించాడు. ఉత్తరాదిలో తరచుగా వినిపించే "ఒత్తిడి రాజకీయాలు" ఇప్పుడు టాలీవుడ్‌లోకి కూడా ప్రవేశించాయని, అధికార పార్టీకి అనుకూలంగా ఉండే సినిమాలను ప్రమోట్ చేయాల్సిన పరిస్థితి స్టార్ హీరోలకు వచ్చిందని ఆయన పరోక్షంగా బీజేపీని ఉద్దేశించి విమర్శలు గుప్పించారు.

# నోరా ఫతేహీపై ఫత్వా.. అశ్లీల సాహిత్యంపై మత పెద్దల అభ్యంతరం

కన్నడ చిత్రం 'కేడీ: ద డెవిల్' 'సర్కే చునార్ తేరి సర్కే' పాట తీవ్ర వివాదాలకు దారితీసిన సంగతి తెలిసిందే. అయితే ఈ పాటలో నటించిన బాలీవుడ్ నటి నోరా ఫతేహీపై అలీగఢ్‌కు చెందిన ముస్లిం పర్సనల్ దారుల్ ఇఫ్తా అనే మతపరమైన సంస్థ ఫత్వా జారీ చేసింది. ఈ పాటలోని సాహిత్యం ఇస్లామిక్ బోధనలకు విరుద్ధంగా ఉందని సదరు సంస్థ పేర్కొంది. ఇటువంటి ప్రదర్శనలు సమాజంలో తప్పుడు సందేశాన్ని పంపుతాయని, ముఖ్యంగా ముస్లిం యువతను తప్పుదోవ పట్టిస్తాయని వారు తమ ఫత్వాలో పేర్కొన్నారు. మరోవైపు ఈ పాటకు దేశవ్యాప్తంగా వస్తున్న నిరసనల నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం ఈ పాటపై నిషేధం విధిస్తూ నిర్ణయం తీసుకుంది. కేంద్ర సమాచార, ప్రసార శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ లోక్‌సభలో ఈ విషయాన్ని ధృవీకరించారు. దమరోవైపు ఈ వివాదంపై నోరా ఫతేహీ స్పందిస్తూ.. ఈ పాట హిందీ వెర్షన్‌లో తనకేమీ సంబంధం లేదని ఆమె స్పష్టం చేశారు. మూడేళ్ల క్రితం సంజయ్ దత్ వంటి దిగ్గజ నటుడితో కలిసి నటించే అవకాశం రావడం, అలాగే ఇది 'నాయక్ నహి ఖల్ నాయక్ హూ మై' వంటి ఐకానిక్ సాంగ్ రీమేక్ అని భావించి తాను అంగీకరించానని తెలిపారు. తనకు కన్నడ భాష తెలియదని, మేకర్స్ చెప్పిన అనువాదం అప్పట్లో అభ్యంతరకరంగా అనిపించలేదని ఆమె వివరణ ఇచ్చారు. ధ్రువ సర్జా హీరోగా, ప్రేమ్ దర్శకత్వంలో 1970ల నాటి బెంగళూరు నేపథ్యంతో తెరకెక్కిన 'కేడీ: ద డెవిల్' చిత్రం ఏప్రిల్ 30న విడుదల కానుంది. ఫత్వా జారీ చేస్తే ఏం అవుతుంది. ఇస్లామిక్ పండితులు ఆధారంగా ఏదైనా ఒక విషయంపై ఇచ్చే వివరణే ఫత్వా. ఉదాహరణకు ఒక పాట లేదా సినిమా ఇస్లామిక్ నియమాలకు వ్యతిరేకంగా ఉందని వారు భావిస్తే, దానిని చూడకూడదని లేదా అది తప్పు అని ఫత్వా ఇస్తారు. అయితే ఫత్వాను గౌరవించి, సదరు వ్యక్తిని లేదా విషయాన్ని దూరం పెట్టే అవకాశం ఉంటుంది. దీనివల్ల వ్యక్తుల ప్రతిష్టకు భంగం కలగడం లేదా వారు సామాజికంగా ఇబ్బందులు ఎదుర్కోవడం జరుగుతుంది. అయితే భారత్ వంటి ప్రజాస్వామ్య దేశాల్లో ఫత్వాకు ఎటువంటి చట్టపరమైన గుర్తింపు లేదు. ఫత్వా జారీ చేసినంత మాత్రాన పోలీసులు ఎవరినీ అరెస్టు చేయలేరు లేదా కోర్టులు దానిని తీర్పుగా పరిగణించవు. రాజ్యాంగం ప్రకారం దేశ చట్టాలే అత్యున్నతమైనవి



Printed by SREE SESHA SAI ENTERPRISES Published by KANDADI MAHENDER REDDY on behalf of KANDADI MAHENDER REDDY, printed at MEDCHAL MALKAJGIRI and published at Flat no.101, Ushodaya Towers, IDA Jeedimetla, Quthbullapur editor KANDADI MAHENDER REDDY, RNI NO ; TGTEL/25/A0880, CONTACT : 94906 17666, 9490617567